అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :261 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 30 - మార్చి - 2026

## రాష్ట్రమంతటా పసుపు పండుగ.. ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి.

అమరావతి : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు పండుగలా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. నంతరం, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను మిగతా..2లో

## బీఆర్ఎస్ పాలనలో వేసిన మూడు హౌస్ కమిటీలు ఏమయ్యాయి?



సభా సంప్రదాయాలు తెలిసిన కేటీఆర్, హరీశ్‌రావు కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

గతంలో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు.

హైదరాబాద్: శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పుబట్టారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో నిరసన కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సంప్రదాయాలు తెలిసిన కేటీఆర్, హరీశ్‌రావు కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మైనింగ్ అక్రమాలపై అడిగిన వెంటనే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామన్నారు. మిగతా..2లో

## హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా



- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఆదివారం హైదరాబాద్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ..
- ఈ రెండు పార్టీలు కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నాయని విమర్శించారు.

హైదరాబాద్, మార్చి 29: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కైయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి సీఎం రేవంత్ రెడ్డి పోవడం లేదని ఆరోపించారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ బృందం భేటీ అయ్యింది.
- రాష్ట్రంలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ వంటి అంశాలపై చర్చించారు.
- మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రై మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ మిగతా..2లో

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

- దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు.
- దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని,
- ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు.




హైదరాబాద్: అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిగతా..2లో

## వ్యక్తిగత విదేశాంగ విధానం విశ్వగురును విశ్వనకిలీగా బట్టబయలు చేసింది



- ప్రధాని నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డ కాంగ్రెస్
- పశ్చిమాసియా యుద్ధాన్ని ఆపేందుకు పాక్ మధ్యవర్తిత్వానికి మోదీ ఎందుకు, ఎలా అనుమతించారని ప్రశ్నలు
- అమెరికాను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాని మోదీ పలు విధాలుగా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా

ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ అద్భుత విజయం తర్వాత మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం, దౌత్య సంబంధాలు, కథన నిర్వహణలో ఎదురైన భారీ వైఫల్యానికి పశ్చిమాసియా యుద్ధాన్ని ఆపేందుకు

## బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు చికెన్, చేపలు, గుడ్లు కూడా ప్రజలు తినలేరు

- ప్రజల ఆహారం అలవాట్లపై బీజేపీ ఆంక్షలు విధిస్తుందన్న మమతా బెనర్జీ
- బీజేపీ పాలనలో మాంసం తినే అవకాశాలను ప్రజలు కోల్పోతారని వెల్లడి



ఢిల్లీ : బంగాల్ లో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజల ఆహారపు అలవాట్లపైనా ఆంక్షలను విధిస్తుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలనలో చేపలు, మాంసం, గుడ్లు తినే అవకాశాలనూ ప్రజలు కోల్పోతారని ఆమె వ్యాఖ్యానించారు. ఆదివారం పురూలియా జిల్లా మన్‌బజార్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మమత ప్రసంగించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు చేపలను తినరని, ఒకవేళ బంగాల్‌లోనూ ఆ పార్టీ గెలిస్తే మాంసం, గుడ్లు తినడంపై ఆంక్షలను విధిస్తుందని ఆమె హెచ్చరించారు. బీజేపీ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, దానికి ఏ మతంపైనా నమ్మకం లేదని దీదీ పేర్కొన్నారు. బీజేపీ నేతలు అల్లర్లు జరిగేలా ప్రజలను రెచ్చగొడతారని, అల్లర్లతో, ప్రజలను చంపడం ద్వారా వాళ్లు అధికారంలోకి వస్తారని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలు, బంగాలీలపై పెద్దసంఖ్యలో దాడులు జరిగాయన్నారు. కానీ టీఎంసీ ప్రభుత్వం ఏ ఒక్క వర్గాన్నీ ఆవిధంగా అణచివేయలేదని పేర్కొన్నారు.

మిగతా..2లో

## కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయి

### కేరళలోనూ మార్పు తప్పదు

- కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రధాని మోదీ
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని వ్యాఖ్య



ఢిల్లీ : కేరళలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతిపరులు దోచుకున్న డబ్బును తిరిగి వసూల్ చేసి కేరళ అభివృద్ధికి ఖర్చుచేస్తుందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో ఎన్ డీఏ అధికారం చేపట్టబోతోందని జోస్యం చెప్పారు. కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మోదీ, కేరళ దశాబ్ధాలుగా స్వార్థ రాజకీయాల మధ్య నలిగిపోతోందని వివరించారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు 'బీ- టీమ్' ఆరోపణలు చేసుకుంటూ, కేరళలో మిగతా..2లో

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం



- టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు
- రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

అమరావతి : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు,

## తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనేక అక్రమ కేసులు బనాయించారని కాంగ్రెస్ నేతలపై హరీశ్ రావు విమర్శించారు.
- కౌశిక్‌రెడ్డిపై పగబట్టినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.




హైదరాబాద్, మార్చి 29: సీఎం రేవంత్ రెడ్డి.. తన బావమరిది, తమ్ముడిపై ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దీనిపై హౌస్ కమిటీ విచారణకు తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. 'మీ తమ్ముడి అవినీతిపై విచారణకు సిద్ధమైతే.. నేనూ సిద్ధమే. మీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే.. దానికీ సిద్ధమే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఛాలెంజ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ, సీఐడీ విచారణలు వద్దని.. తామిద్దరమే కలిసి సిట్టింగ్ జడ్జి విచారణకు వెళ్దామంటూ సీఎంకు సవాల్ విసిరారు. 'సవాల్ చేసి అడుగుతున్నా.. విచారణకు సిద్ధమా?' అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. తప్పు చేయకపోతే ఎందుకు తోక ముడుస్తున్నారు? అని నిలదీశారు. 20 కుంభకోణాలపై విచారణకు ప్రభుత్వానికి తాము లేఖ రాశామని హరీశ్ రావు గుర్తు చేశారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణాలపై తమ పోరాటం ఆపేదే లేదని బల్లగుద్ది మరీ చెప్పారు హరీశ్ రావు.

### సమాధానం చెప్పలేకే.. సీఎం రేవంత్..: హరీశ్ రావు

మంత్రి పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. దీనిలో అవినీతి జరిగినట్లు

## ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదు

- ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు.
- వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి మాత్రం తగ్గలేదని తెలిపారు.



అమరావతి, మార్చి 29: ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి మాత్రం తగ్గలేదని తెలిపారు. తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..'అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

సభలో సీఎం రేవంత్ అంగీకరించారని గుర్తుచేశారు. మైనింగ్‌లో తప్పు జరిగినట్లు నిండు సభలో సీఎం ఒప్పుకున్నారన్నారు. ఆధారాలతో పాటు మంత్రి పొంగులేటి దొరికిపోయారని పేర్కొన్నారు. అయినా ముఖ్యమంత్రి ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి సమాధానం లేకనే.. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సీఐడీ.. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని దర్యాప్తు సంస్థ అని.. దీని విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావని హరీశ్ రావు అన్నారు. ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.

కౌశిక్‌రెడ్డిపై పగబట్టిన ప్రభుత్వం: హరీశ్ రావు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనేక అక్రమ కేసులు బనాయించారని హరీశ్ రావు విమర్శించారు. కౌశిక్‌రెడ్డిపై పగబట్టినట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'దళితులకు సీఎం రేవంత్ చేసిందేంటి?' అని ప్రశ్నించిన ఆయన.. దళిత, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సభలో చెప్పలేని రీతిలో సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని హరీశ్ చెప్పారు. శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేయాలంటే.. రేవంత్‌పైనే వేయాలన్నారు. ఎథిక్స్ కమిటీ వేయాలంటే.. సీఎంపైనే వేయాలన్నారు. అసెంబ్లీ నడిపే తీరు ఇదేనా అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు. గంటల తరబడి అడిగినా అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదు

చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలక వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీతో పాటు రాష్ట్ర ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేశాం' అని అన్నారు.

### ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్

ఈ కార్యక్రమంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ రథయాత్ర, సంక్షేమ కార్యక్రమాలు, విధాన నిర్ణయాలు వివరిస్తూ వీడియో సాగింది. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన కార్యక్రమాలతో వీడియో ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉంది. పార్టీ కోసం లోకేశ్ చేసిన కృషి, పాదయాత్రతో పాటు 2019-24 మధ్య జరిగిన హింస, దౌర్జన్యాలు వివరిస్తూ వీడియో ఉంది. చంద్రబాబు, సీనియర్ నేతలపై కేసులు, అరెస్టుల తీరును వివరిస్తూ వీడియో సాగింది. వీడియో ప్రెజెంటేషన్‌లో వైఎస్ వివేకా హత్య అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది.

## హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా

కల్వకుంట్ల కవిత, కేటీఆర్‌లకు సయోధ్య కుదుర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని వ్యంగ్యంగా అన్నారు. హరీశ్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితం అయ్యారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటేనన్నారు. హరీశ్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం రేవంత్ సలహా ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంతోపాటు హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై సీఎం రేవంత్‌కు లేదని తెలిపారు. అందుకే ఈ ఫార్ములా రేసులు, డ్రగ్స్, ఫాంహౌస్ కేసులపై సీఎం రేవంత్ మాట్లాడటం లేదని గుర్తు చేశారు. కేటీఆర్‌పై రేవంత్ చాలా ప్రేమ ఒలక పోస్తున్నాడని వ్యంగ్యంగా అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారని జోస్యం చెప్పారు. నూరు శాతం కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనని బల్లగుద్ది స్పష్టం చేశారు. కేసీఆర్‌పై ఉన్న కోపం కూడా రేవంత్‌కు పోయిందన్నారు. ఇద్దరి మధ్య డీల్ కుదిరిందని చెప్పారు. అందుకే హరీశ్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నారే తప్ప కేటీఆర్ గురించి మాట్లాడటం లేదని వివరించారు. అందుకే ఆలోచించుకోవాలంటూ హరీశ్‌కు సూచించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటా? కాదా? అనేది ఆయనే తేల్చుకోవాలంటూ హరీశ్‌కు హితవు పలికారు. కాళేశ్వరంపై మాత్రమే సీబీఐ విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారని పేర్కొన్నారు. మరి మిగతా అవినీతి కేసుల పరిస్థితి ఏమిటి? పోనీ కాళేశ్వరంపై విచారణ జరపాలని భావిస్తే... లక్ష కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డే చెప్పారు కదా? మరి సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు సంబంధించి రూ.9 వేల కోట్ల అవినీతిపైనే సీబీఐ విచారణ జరపాలని ఎందుకు పట్టుపడుతున్నట్లు? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అందులోనే హరీష్ పాత్ర ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నామ్ కే వాస్తే సీఎం. పాలన అంతా కేటీఆర్‌దే కదా? అన్నారు. ఆనాడు రేవంత్ రెడ్డిని జైలుకు పంపించిన సంగతి మర్చిపోయారన్నారు. ఆ పౌరుషం, రోషం కూడా పోయింది.. ఎందుకంటే ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. ఇకపై కేసీఆర్, కేటీఆర్‌ల అవినీతిపై విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. మైన్స్ స్కాం జరిగింది.. విచారణ అంటున్నారు... ఎందుకంటే మీరు పదేళ్లు దోచుకున్నారు.. ఇక మేం దోచుకుంటాం.. నోరు మెదపవద్దని భయపెట్టడానికే ఈ తూతూ మంత్రపు విచారణ అని చెబుతున్నారే తప్ప సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి లేనేలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పినట్లే బీజేపీ ఆడుతుందని చెప్పడం సిగ్గు చేటన్నారు. కేటీఆర్ అతిపెద్ద అవినీతిపరుడని అభివర్ణించారు. బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా? కేటీఆర్ పెద్ద అవినీతి పరుడని తెలిసినా రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్, రేవంత్ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు జరగదని కుండ బద్దలు కొట్టారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ అవినీతిని భూస్థాపితం చేయాలనే ఉద్దేశంతోనే తాము పోరాడామని స్పష్టం చేశారు. అందుకే ఆ పార్టీని ఓడించామని చెప్పారు. నరేంద్రమోదీ ఇటీవల జరిగిన సమావేశంలో రాజకీయ కుటుంబ వారసులకు టిక్కెట్లు ఇవ్వబోమని తేల్చి చెప్పారని గుర్తు చేశారు. అట్లాంటప్పుడు అవినీతి కుటుంబ పార్టీతో తాము ఎందుకు పొత్తు పెట్టుకుంటామని ప్రశ్నించారు. డీలిమిటేషన్ చేస్తామని.. 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పే సరికి సీఎం రేవంత్ రెడ్డిలో డిప్రెషన్ మొదలైందన్నారు. దక్షిణాది, ఉత్తరాది అనే తేడా తమకు ఉండదని చెప్పారు. బీజేపీకి అన్ని ప్రాంతాలు సమానమేనని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే తీరుపై స్పందించిన బండి సంజయ్..

అసలు ఎథిక్స్ కమిటీనే లేదన్నారు. అసెంబ్లీ కమిటీలే లేవని చెప్పారు. లేని కమిటీకి పాడి కౌశిక్ రెడ్డి అంశం రికమెండ్ చేయడం ఏమిటని సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యహరించిన తీరు సరైనది కాదని ఈ సందర్భంగా బండి సంజయ్ అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రమంతటా పసుపు పండుగ..

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

చంద్రబాబు పేరుపేరునా పలకరించి, వారిలో ఉత్సాహం నింపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి, వారితో కలిసి ఆశీనులవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం పార్టీ కార్యాలయంలోనే కాకుండా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. పార్టీ జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఏపీ పసుపుమయంగా మారింది.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడిన పడిందని, ప్రజలు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ

మొదటి పేజి తరువాయి

అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదని జగన్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి పెమ్మసాని, సీనియర్ నాయకులతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యకర్తలను పట్టించుకోని నేతలు తనకు అక్కర్లేదంటూ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. క్రమశిక్షణతో పని చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను గుర్తించే పని లోకేశ్ దే అని చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆదర్శంగా ఉండాలని వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలో టీడీపీ బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు అని పసుపు జెండా నిరంతరం ఎగురుతూ రాష్ట్రం ఎప్పుడూ గెలవాలని అన్నారు. తెలుగుదేశం పుట్టుక నుంచి నేటి వరకు పార్టీ సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం అన్నీ సంచలనమే అని గుర్తుచేశారు. ప్రసంగం చివర్లో జై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జై కొట్టారు. పార్టీ బలోపేతం కోసం పని చేస్తానంటూ కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారని చెప్పారు. ఎన్నో రాష్ట్రాలకు రోల్ మోడల్: ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం అని అభివృద్ధికి అడుగులు వేసిందని సీఎం చంద్రబాబు చెప్పారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన 2 రూపాయలకే కిలో బియ్యం జాతీయ ఆహార భద్రతా పథకమైందని గుర్తుచేశారు. అప్పుడు తెచ్చిన మహిళలకు ఆస్తి హక్కు తరువాత కేంద్రం చట్టం చేసిందని అన్నారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తరువాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణం అయ్యిందని తెలిపారు. మన ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ఆ తర్వాత ఎన్నో రాష్ట్రాలకు రోల్ మోడల్ అయ్యాయని వెల్లడించారు. మహిళా సాధికారతకు తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయని సీఎం చంద్రబాబు అన్నారు. బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టామని ఎస్సీలకు వర్గీకరణతో సమన్యాయం చేశామని తెలిపారు. ఎస్టీలకు భూములు, పథకాలు ఇచ్చి జీవితాలు మార్చామని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ విజయాలనే కాదు సంక్షోభాలను, సవాళ్లను చూసిందని చెప్పారు. ఎంతో మంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు పోగొట్టుకున్నారు, ఆస్తులు కోల్పోయారని నిద్రలేని రాత్రులు గడిపారని తెలిపారు. టీడీపీని ఫినిష్ చేస్తామని ఆలోచన చేసిన వారే ఫినిష్ అయ్యారని విమర్శించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లనే వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "భారతదేశం మెచ్చే నగరంగా అమరావతి ఉంటుంది. ఇందులో అనుమానమే లేదు. అమరావతి అజేయం అమరావతి శాశ్వతం. గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమను అభివృద్ధి చేస్తాం. డ్రోన్లు, టెక్నాలజీ ఉపయోగించి మనం ముందుకు పోతాం. కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ తెలుగుదేశం. ఒకప్పుడు ఎన్టీఆర్ ఒక రైతు ఇప్పుడు ఎన్టీఆర్ ఒక చరిత్ర. ఎవరు బాగా పనిచేస్తే వాళ్లే ప్రజాప్రతినిధులు. ఆడబిడ్డలకు 33శాతం రిజర్వేషన్లు వస్తున్నాయి."- చంద్రబాబు, ముఖ్యమంత్రి కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన: ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలను, క్రమ శిక్షణకు కట్టుబడి ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల వల్లనే మనం ఇక్కడ ఉన్నాం అని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చెప్పారు. నాయకత్వం పెంపు కోసం నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే అని చెప్పారు. కార్యకర్తలకు రాజకీయ సాధికారత కల్పిస్తామని అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని న్యాయ బద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామని ప్రకటించారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని అమరావతిలో మొదట ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక మూడు ముక్కలాట లేదని ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అదే అమరావతి అని తేల్చిచెప్పారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని తెలిపారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని నిత్యం ప్రజల్లో ఉంటూ చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న 19 మంది కార్యకర్తలను చంద్రబాబు సత్కరించారు. సామాజిక మాధ్యమాల్లో 44 హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లో ఉంది. ఎక్స్ లో రెండో స్థానంలో టీడీపీ హ్యాష్ ట్యాగ్ కొనసాగుతోంది. పెద్దసంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు, ప్రజలు మద్దతు తెలిపారు.

# కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయి

మొదటి పేజి తరువాయి

బీజేపీయే అసలైన పోటీదారు అని అంగీకరిస్తున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్‌డీఎఫ్, యుడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయని, అయినా ఒకరిపై ఒకరు ఎన్నడూ చర్యలు తీసుకోలేదని మోదీ ఆరోపించారు. ప్రతీ రంగంలో ప్రజల కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కమ్యూనిస్టు ప్రభుత్వం దోపిడి చేసిందన్నారు. కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని, మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీజేపీ కార్యకర్తల అవిశ్రాంత కృషితో ఎన్‌డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని జోస్యం చెప్పారు. కేరళను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా బీజేపీ తీర్చిదిద్దుతుందని, మోదీ హామీల గ్యారెంటీలతో రాష్ట్రం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఇప్పుడు రూ. 5 లక్షల కోట్లకు పైగా రుణభారంతో సతమతమవుతోంది. ఈ అప్పు రెండేళ్లలో మూడింతలు పెరిగింది. రాష్ట్ర ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీఏ అధికారంలోకి వస్తే అవినీతిపరుల నుంచి డబ్బును రికవరీ చేసి రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేస్తాం. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, ప్రజల కఠోర శ్రమ ఎక్కడికి పోతోందని కేరళ ప్రజలు అడుగుతున్నారు. సమాధానం ఒక్కటే. అది ఎల్‌డీఎఫ్ (సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం) జేబుల్లోకి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, ఈ డబ్బు తిరిగి ప్రజల జేబుల్లోకి వెళ్లి కేరళ ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఒక్క కొత్త పారిశ్రామిక ప్రాజెక్ట్ కూడా కేరళలో ప్రారంభం కాలేదు.

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

"కాంగ్రెస్, వామపక్షాలు ఎక్కడ అధికారంలోకి వచ్చినా అంతా నాశనం చేస్తాయనే ట్రాక్ రికార్డ్ ఉంది. బంగాల్ , త్రిపురను కమ్యూనిస్టులు ఎలా నాశనం చేశారో దేశం మొత్తానికి తెలుసు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఏం చేసిందో అందరూ చూశారు. అవే దుర్మార్గపు పథకాలతో కేరళను కూడా నాశనం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ల బకాయిల విషయంలో కేరళలో పెద్ద వివాదం చెలరేగింది. వీటన్నిటింపైనా వామపక్షాలపై దాడి చేస్తుంది కాంగ్రెస్. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట కూడా పరిస్థితి దారుణంగానే ఉంది. పొరుగున ఉన్న కర్ణాటకనే చూడండి. అక్కడ కూడా చాలా అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. హిమాచల్ ప్రదేశ్ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఇదే కాంగ్రెస్ పాలన మోడల్ ." అని ప్రధాని మోదీ ఆరోపించారు. "కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయింది. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయి. కానీ, ఒకరిపై ఒకరు ఏనాడూ చర్యలు తీసుకోలేదు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకున్నాయి. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు, పార్టీలు కలిసి పనిచేస్తాయి. రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

'యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్రం అవిశ్రాంతంగా కృషి'

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రపంచ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నానని, భారతీయుల భద్రతకు అన్ని దేశాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని ప్రధాని వివరించారు. భారతీయులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా రాయబార కార్యాలయాలు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు- చికెన్, చేపలు, గుడ్లు కూడా ప్రజలు తినలేరు

మొదటి పేజి తరువాయి

టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్చి 28న విడుదల చేసిన ఛార్జ్‌షీట్‌పై సీఎం మమత ఘాటుగా స్పందించారు. గతంలో షా చేసిన పనులకు ఆయనపై ఛార్జ్‌షీట్‌ను నమోదు చేయాలని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల టైంలో తన కాలికి అయిన గాయం గురించి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై దీదీ తీవ్ర అభ్యంతరాన్ని వెలిబుచ్చారు. తాను సరిగ్గా ఎన్నికల టైంలోనే బ్యాండేజీని కట్టుకొని ప్రజల్లోకి వెళ్తాను అనేలా షా మాటలు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. గతంలో తాను చాలాసార్లు మరణం అంచుల వరకు వెళ్లొచ్చానని, కావాలంటే డాక్టర్ల రిపోర్టులను చూసుకోవాలని కేంద్ర హోంమంత్రికి మమత సూచించారు. 2021 ఎన్నికల్లో తాను వీల్‌ఛైర్‌పై ఎన్నికల ప్రచారం చేయాల్సి వచ్చిందని, అప్పట్లో బీజేపీ వాళ్లే ఉద్దేశపూర్వకంగా తన కాలికి గాయమయ్యేలా చేశారా అని ఆమె ప్రశ్నించారు. తన ప్రాణాలను తీసేందుకు బీజేపీ వాళ్లు కుట్ర పన్నుతున్నారా అని దీదీ అడిగారు.

లక్ష్మీర్ భండార్ స్కీంను పక్కన పెడతారు

బంగాల్‌లో బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి గెలిస్తే మహిళల కోసం తాము తీసుకొచ్చిన లక్ష్మీర్ భండార్ పథకాన్ని పక్కన పెడుతుందని మమత పేర్కొన్నారు. సరిగ్గా ఈ ఎన్నికలకు ముందు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) ప్రక్రియ పేరుతో 1.2 కోట్ల మంది పేర్లను ఓటరు జాబితాల నుంచి బీజేపీ తొలగించిందని ఆమె ఆరోపించారు.

చొరబాట్లను ఆపితే సరిపోదు- అక్రమ వలసదారులను పంపేయాలి : అమిత్‌షా

అసోంలోకి విదేశీయుల చొరబాటును ఆపితే సరిపోదని, రాష్ట్రంలోని వలసదారులను గుర్తించి స్వదేశాలకు పంపించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గత పదేళ్లుగా అసోంలోకి విదేశీయుల చొరబాట్లను ఆపేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. అసోంలోని సోనిత్‌పుర్ జిల్లా ధేకియాజులీ అసెంబ్లీ స్థానంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా ప్రసంగించారు. విదేశీ చొరబాటుదారులను రక్షించేందుకే కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారని ఆయన విమర్శించారు. అసోం రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గౌరవ్ గొగోయ్ కూడా చొరబాటుదారులను కాపాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని గౌరవ్ గొగోయ్‌ను కోరారు. కాంగ్రెస్ హయాంలో దేశ భద్రతను సీరియస్‌గా తీసుకోలేదని, మనదేశంలోని ప్రజలను చంపేలా పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహించిందని అమిత్‌షా ఆరోపించారు. మళ్లీ హిమంత బిస్వ శర్మను సీఎంగా చేసేందుకు బీజేపీకే ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

అసోంలో బీజేపీకి హ్యాట్రిక్ ఖాయం : బీజేపీ చీఫ్

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ కొడుతుందని, వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం అసోంలోని తీన్ సుకియా జిల్లా మార్ఘెరిటీ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రసంగించారు. గతంలో అసోంను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడిందని నితిన్ నబిన్ మండిపడ్డారు. రాష్ట్రంలో మూడోసారి బీజేపీ గెలవడం, మళ్లీ హిమంత బిస్వ శర్మ సీఎం కావడం ఖాయమన్నారు. అసోంలో బీజేపీ అధికారంలోకి రాకముందు కేవలం హింస, నిరసనల గురించే చర్చ జరిగేదని ఆయన పేర్కొన్నారు. 2016లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యావత్ దేశం అసోం గురించి మాట్లాడుకోవడం మొదలైందన్నారు.

# వ్యక్తిగత విదేశాంగ విధానం- విశ్వగురును విశ్వనకిలీగా బట్టబయలు చేసింది

మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్ మధ్యవర్తిగా మారడమే నిదర్శనమని ఆరోపించింది. ఇది నరేంద్ర మోదీ అత్యంత వ్యక్తిగత ప్రాధాన్యం ఇచ్చే విదేశాంగ విధానాన్ని, స్వీయ ప్రకటిత విశ్వగురును విశ్వఫోనీగా (నకిలీ, నిజాయితీ లేనివారినుద్దేశించి) బట్టబయలు చేసిందని మండిపడింది.

జైశంకర్ వ్యాఖ్యలు నేపథ్యంలో!

పశ్చిమాసియా సంక్షోభంపై మార్చి 25న జరిగిన అఖిలపక్ష సమావేశం అనంతరం 1981 నుంచి అమెరికా పాకిస్థాన్‌ను వాడుకుంటోందని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ఆరోపించారు. పాక్ మాదిరి దళారీ దేశంగా భారత్ ప్రవర్తించదని అన్నారు. పాక్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాల్లో కొత్తేమీ లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు.

### 'పాక్ గౌరవానికి ట్రంప్ దోహదపడ్డారు'

"ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే దేశం పాకిస్థాన్. దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయి ఐఎంఎఫ్, చైనా, సౌదీ అరేబియా వంటి వాటిపై ఆధారపడుతోంది. అలాగే కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉంది. పాకిస్థాన్‌లోని ముష్కరులు కేవలం పొరుగు దేశాలపైనే కాకుండా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలపై దాడులు చేస్తుంటారు. అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన క్లింటన్, బుష్, ఒబామా, బైడెన్‌లు తమ పాలనలో పాకిస్థాన్‌పై కఠినంగా వ్యవహరించారు. 2008 నవంబర్‌లో ముంబయిలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాక్ ఏకాకిగా మిగిలిపోయింది. ఇప్పుడు ఆ దేశం పశ్చిమాసియాలో యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది. జైశంకర్ మాటల్లో చెప్పాలంటే పాక్ ఒక దళారీ దేశం మారడం అనేది ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన అద్భుతమైన సైనిక విజయం తర్వాత మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం, దౌత్య సంబంధాలు, కథన నిర్వహణలో ఎదురైన ఘోర వైఫల్యానికి ప్రతిబింబం. నిస్సందేహంగా పాకిస్థాన్ ప్రస్తుత గౌరవానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (మోదీ బెస్ట్ ఫ్రెండ్) ఎంతగానో దోహదపడ్డారు." అని జైరాం రమేశ్ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

'అమెరికాను ప్రసన్నం చేసుకోవడానికి మోదీ యత్నం'

2019 సెప్టెంబర్‌లో అమెరికాలోని హ్యూస్టన్‌లో జరిగిన 'హౌడీ మోదీ' కార్యక్రమం, 2020 ఫిబ్రవరిలో అహ్మదాబాద్‌లో జరిగిన 'నమస్తే ట్రంప్' ప్రోగ్రామ్ వంటి వాటితో వైట్‌హౌస్‌తో తనకున్న ప్రత్యేక సంబంధం గురించి ప్రధాని గొప్పలు చెప్పుకుంటూనే ఉన్నారని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. మరి పశ్చిమాసియా యుద్ధాన్ని ఆపేందుకు పాక్ మధ్యవర్తిత్వానికి మోదీ ఎందుకు, ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ అమెరికాను ప్రసన్నం చేసుకోవడానికి పలు విధాలుగా ప్రయత్నించారని ఆరోపించారు. మోదీ కేవలం ఒక లొంగిపోయే చేతకాని వ్యక్తిగా మాత్రమే కనిపిస్తున్నారని విమర్శించారు.

నా వల్లే మోదీ అలా చేశారు : జైరాం రమేశ్

గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పక్షి) పరిరక్షణకు తాను పిలుపునిచ్చిన తర్వాతే అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి (ప్రస్తుత ప్రధాని) నరేంద్ర మోదీ ఆ పక్షి సహజ ఆవాసాన్ని పరిరక్షించేందుకు కృషి చేయడం ప్రారంభించారని జైరాం రమేశ్ తెలిపారు. దశాబ్దం తర్వాత గురువారం కచ్‌లోని అబ్డాసా ప్రాంతంలో ఒక గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పిల్ల జన్మించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ వెల్లడించారు. 2011లో ప్రధాని మోదీ దార్శనికత, 2016లో ప్రాజెక్ట్ జీఐబీ ప్రారంభించడం వల్లే ఇది సాధ్యమైందని ప్రశంసించారు. ఈ క్రమంలో జైరాం రమేశ్ స్పందించారు. "2010 జూన్ 9న అప్పటి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా ఉన్న నేను కచ్ గడ్డి మైదానాలలో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ సంఖ్యను పెంచేందుకు పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీకి లేఖ రాశాను. 1961 మార్చిలోనే గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నందున, దానిని జాతీయ పక్షిగా ప్రకటించాలని పక్షి శాస్త్రవేత్త సలీం కోరారు. ఎప్పటిలాగే, గుజరాత్‌లో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్‌ను రక్షించే చొరవకు సంబంధించిన పూర్తి ఘనతను ప్రధాని మోదీకే ఇస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

మొదటి పేజి తరువాయి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను,



ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# మహిమాన్విత క్షేత్రంఏడుపాయల

## వనదుర్గాభవానీ మాతను దర్శించుకున్న కలెక్టర్ ప్రతిమాసింగ్





**విజేత,పాపన్నపేట :** గోదావరి ఉపనది మంజీర తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయం అని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. దుర్గామాతను కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో కలెక్టర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో దుర్గాదేవి అమ్మవారికి కలెక్టర్ ప్రతిమాసింగ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి అనుగ్రహాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ మర్యాదలతో కలెక్టర్ ను ఈఓ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ ఆలయం అత్యంత మహిమాణిత్వం అని పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ, ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వీరేశం, సిబ్బంది శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్

## తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు జక్కారాంరెడ్డి.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైన తెలుగుదేశం రాష్ట్ర నాయకులు జక్కారాంరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఆదివారం 44 సంవత్సరాల పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరించడం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కరాంరెడ్డి మాట్లాడుతూ... ఎన్టీఆర్ పార్టీ పెట్టగానే పేదోనికి కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో 2 రూపాయల కిలో బియ్యం అన్నం, పేదోనికి బట్టలు, ఇల్లు, పటేల్ పట్వారి సంస్థను రూపు మార్పునటువంటి యువపురుషుడు ఎన్టీఆర్, రాజకీయ చైతన్యం తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ఖ్యాతిని తెచ్చిన మహానుభావుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఇబ్రహీంపట్నం మాజీ ఇంచార్జి చింతకింది చక్రపాణి, భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కాసోజు వీరాచారి, మెట్టు దామోదర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు బోనగిరి రామ్నాథన్ గుప్త, రాందాస్ గౌడ్, యారా మహేందర్, మంచాల అధ్యక్షులు కొంగర వెంకటరెడ్డి, కార్యదర్శి పగడాల ఆనంద్ యాదవ్, బొమ్మ కంటి అశోక్, లతీప్, శ్రీనివాస్ చారి, కప్పరి అంజయ్య, ఇబ్రహీం, భూసాని ప్రభాకర్, నరసింహ, రాములు, శ్రీరాం, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి సి (ఎం ఎస్ కె )బంగారు భవిష్యత్తు

## రాయి సుబ్బారావు ఆధ్వర్యంలో





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో బైఫ్ సంస్థ వారి సౌజన్యంతో రైతు రాయి సుబ్బారావు సమక్షంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సంస్థ నుండి డాక్టర్ ఎస్ కవి రాజు, సైంటిస్ట్ ఏవి మనోజ్ కుమార్, బైఫ్ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హరిప్రసాదరావు వారి ఆధ్వర్యంలో రైతుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం వరి పంట సాగు గురించి చర్చించడం జరిగింది ముఖ్యంగా నేరుగా విత్తు వరి సాగు(డి ఎస్ ర్) మెలకువలు ఉపయోగాలు వివరించడం జరిగింది. తరువాత సీనియర్ పిఓ హరిప్రసాద్ ఐటిసి (ఎం ఎస్ కే ) బైఫ్ సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సీనియర్ పిఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు అండగా ఐ టి సి -ఎం ఎస్ కే బైఫ్ సంస్థ సిబ్బంది రైతులకు ఎప్పుడూ తోడు ఉంటుందని అన్నారు. రైతులు సైంటిస్ట్ కవి రాజుని వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అలాగే దేవరపల్లి నుంచి వచ్చిన రైతులు వారి అనుభవాలను మిగిలిన రైతులతో పంచుకున్నారు. జీలుగుమిల్లి మండల ఏరియా ప్రోగ్రాం ఆఫీసర్ పి.నాగరాజు మాట్లాడుతూ వచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపి రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమానికి బైఫ్ ప్రతినిధులు చిరంజీవి, మారుతి,వీరేంద్ర, సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. మీటింగ్ అనంతరం వరి సాగుని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిభట్లలో మెగా హెల్త్ క్యాంప్



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహింపట్నం నియోజకవర్గం ఆదిబట్ల సర్కిల్‌లోని ఆదిబట్ల డివిజన్‌లో మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్యామ్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో ప్రముఖ జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ తమ వైద్య బృందంతో పాల్గొన్నారు. అలాగే డాక్టర్ రంగరాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాఘవేంద్ర వంటి ఆర్థోపెడిక్స్, కార్డియాలజీలో నిష్ణాతులైన వైద్యులు సేవలు అందించారు. అదేవిధంగా ఈసీజీ, 2డి ఎకో టెక్నీషియన్లు వివిధ రకాల బ్లడ్ టెస్టులు నిర్వహించిన వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 240 మంది ఆదిబట్ల గ్రామస్తులు వివిధ వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సూచనల మేరకు వారికి శ్యామ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ మాట్లాడుతూ.. 35 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తమ బీపీ, షుగర్ తదితర పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నిత్యవ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే మర్రి నిరంజన్ రెడ్డి శ్యామ్ హాస్పిటల్ డాక్టర్ల బృందం, వైద్యులు, టెక్నీషియన్లు, నర్సులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి భూపతిగల్ల మహిపాల్, మాజీ వైస్ చైర్మన్ కోరె కలమ్మ, లావణ్య పాండురంగారెడ్డి, జమ్మ శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేగొండపల్లిలో టిడిపి కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవం

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**విజేత పోలవరం :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేగొండపల్లి టిడిపి కార్యాలయంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తిచేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చేగొండపల్లి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు మంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ.. సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని ఆమె అన్నారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ట్యాంకు బండ్పై విగ్రహాలు, హుస్సేన్సాగర్లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఆమె అన్నారు. సీనియర్ నాయకులకు సన్మానం చేశారు. అనంతరం వృద్ధులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చిక శివ, కొవ్వాసు శ్రీను, ముచ్చిక యోగి, ముచ్చిక సక్కుబాయి, విజయలక్ష్మి, ఆదమ్మ, తుర్రం శీను కొక్కెర కిరణ్, నరేష్ పోతరాజు, బుట్టాయిగూడెం యువసేన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవీరభద్రేశ్వర జాతర మహోత్సవం కార్యక్రమాల వెల్లడి





**విజేత,రాయికోడ్:** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని వచ్చే నెల ఏప్రిల్ 6వ తేదీ సోమవారం నుండి 11వ తేదీ శనివారం వరకు నిర్వహించనున్నట్లు మరియు కార్యక్రమాల వివరాలను ఆదివారం ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్) ,కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప వెల్లడించారు. 6వ తేదీ సోమవారం ఉదయం 6:00గంటలకు ధ్వజారోహణం,శిఖర పూజ,శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన,బసవేశ్వరుడికి అభిషేకం, ఉదయం 11:00గంటలకు హీరేమఠం లడ్ గెరి బీదర్ పీఠాధిపతి శివచార్య గంగాధర స్వామి పాదపూజ,తీర్థప్రసాదాల వితరణ,రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం 7వ తేది మంగళవారం ఉదయం 5:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం, పూజాకార్యక్రమాల అనంతరం పల్లకి సేవ,అగ్నిగుండం మధ్యాహ్నం 3:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర కళ్యాణం అనంతరం బిచ్కుంద మఠం పీఠాధిపతి సద్గురు సోమలింగ శివచార్య స్వామిచే తీర్థప్రసాదాల వితరణ సాయంత్రం 6:00గంటల నుండి వీరభద్రేశ్వర దేవస్థానం నుండి బసవేశ్వర మందిరం వరకు రథోత్సవం అనంతరం పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం మొదటిభాగం ప్రదర్శన 8వ తేదీ బుధవారం ఉదయం 8:00 గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర,మల్లిఖార్జున స్వామికి సహస్రబిల్వార్చన మరియు వీరంజనేయ పూజ సాయంత్రం 5:00గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం 9వ తేదీ గురువారం ఉదయం 8:00గంటలకు శతనామవళి తో బిల్వార్చన భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన రాత్రి 9:00 గంటల నుండి పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం రెండవభాగం ప్రదర్శన 10వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీవీరభద్రేశ్వర అభిషేకం,ఆకుల పూజ,దంపతుల పూజ,రాత్రి 9గంటల నుండి భజన కార్యక్రమం 11వ తేదీ శనివారం ఉదయం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి అభిషేకం సాయంత్రం 6:00 గంటల నుండి తిరిగి బసవేశ్వర మందిరం నుండి వీరభద్రేశ్వర దేవస్థానం కు రథోత్సవం రాత్రి 9:00 గంటల నుండి పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం మూడవభాగం ప్రదర్శన ఉంటుంది కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అలాగే జాతర మొదటి రోజు నుండి ముగింపు వరకు ఆలయ సన్నిధిలో నిత్యం అన్నప్రసాదా వితరణ ఉంటుందని అలాగే అన్నదానం చేయాలనుకునే వారు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# గ్రామ గ్రామాన ఘనంగా 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం







**విజేత మెంటాడ :** మండలంలో గల అన్ని గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మండల టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలమూరు వెంకట్రావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలతో తెలుగుదేశం జెండాను ఎగరవేసి టిడిపి ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. అలాగే మెంటాడ టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాయిపల్లి రవిశంకర్ ఇంటి ప్రాంగణంలో టిడిపి కార్యకర్తలు అభిమానులతో కలసి టిడిపి జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ సభను జరుపుకోవడమే కాకుండా 40 ఏళ్ల సీనియర్ తెలుగుదేశం కార్యకర్తలకు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చలమూరి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబడటానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించడం జరిగిందని తర్వాత ఆ పార్టీ పగ్గాలను అందుకున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఇప్పటికీ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు కన్నులుగా కొనసాగుతుందని అందుకే మనమందరం టిడిపి పార్టీ వ్యవస్థాపకుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. అలాగే రాయి పిల్లి రవిశంకర్ మాట్లాడుతూ 44 ఏళ్లుగా తెలుగు ప్రజల జీవన స్రవంతిలో భాగమైన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు, రైతు, కార్మిక, శ్రామికులకు అండదండగా నిలచిన స్వర్గీయ నందమూరి తారక రామారావును మన హృదయాల్లో నిలుపుకొని పార్టీ ప్రతిష్టకు మనమందరం కృషి చేయాలని అన్నారు. నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ మనస్పర్ధలకు తావు లేకుండా ఒకే తాటిపై నడిచి ఒకే మాటపై నిలవాలని సమస్యను నిర్భయంగా తెలిపినప్పుడే నిజమైన కార్యకర్తని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా నడిచి 44 ఏళ్ల పార్టీ వర్చిష్టతను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు సర్ది రామనాయుడు, అరసాడ నారాయణరావు, కంది జగ్గారావు లను దుశ్శాలువాలను వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లి ముసలి నాయుడు, రాయిపిల్లి గౌరీ శంకర్, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి రాజగోపాల్, పాండురంగ సత్యనారాయణ, టిడిపి గ్రామ పార్టీ నాయకులు బొబ్బిలి ఈశ్వరరావు, పోరిపిరెడ్డి శ్రీనివాసరావు, కొల్ల భరత్ , గురజాన అప్పలనాయుడు, కేసలి గౌరి నాయుడు, వర్రి గోపి, బొప్పడాపు గోవింద, మార్చ దేవుడు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వృత్తిపై మమకారం.. వ్యవస్థపై నిబద్ధత




నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ 'గోవర్ధన్' సొంత హంగులు




**విజేత నల్లబెల్లి :** సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు అంటే వెలవెలబోయే గోడలు, అస్తవ్యస్తంగా పడి ఉండే ఫైళ్లు, వర్షాకాలం వస్తే బురదమయమయ్యే ప్రాంగణాలు గుర్తుకు వస్తాయి. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ అంటే అనాసక్తి సామాన్యుడికి ఒక రకమైన భయం ఉంటుంది. కానీ, నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను చూస్తే ఆ అభిప్రాయం మారుతుంది. ఒక అధికారి తలచుకుంటే వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావచ్చో నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ నిరూపిస్తున్నారని ఆ మండలంలో పలువురు భావిస్తున్నారు. నిధుల కోసం ఎదురుచూడకుండా 'నిజాయితీ'తో ముందడుగు సాగుతున్నారు. ?చాలామంది అధికారులు ప్రభుత్వ నిధులు మంజూరైతేనే పనులు చేస్తామని కాలయాపన చేస్తారనేది ఒక వాదన ఉంటుంది. అయితే, బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎస్ఐ గోవర్ధన్ భిన్నమైన పంథాను అనుసరిస్తూ వస్తున్నారు. ?"మనం పని చేసే చోటు మనకు దేవాలయం వంటిది" అనే సిద్ధాంతాన్ని నమ్మి, ఆయన కేవలం ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, తన శక్తిమేరకు తన పరిధిలో తన స్వంతంగా తనకు ఉన్న శక్తిమేరకు స్టేషన్ అభివృద్ధికి పూనుకోవడం విశేషం. ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు, వృత్తి పట్ల ఆయనకున్న అపారమైన మమకారానికి నిదర్శనం. సిఐ సాయి రమణ పర్యవేక్షణలో ఎస్ఐ గోవర్ధన్ చేసిన మార్పులు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. గతంలో వర్షం వస్తే మోకాళ్ల లోతు బురదతో నీట మునిగే పరిస్థితిలో స్టేషన్‌కు రావాలంటేనే ఇబ్బందిగా ఉండే పరిస్థితి ఉండేది. ఇప్పుడు స్టేషన్ చుట్టూ నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించి, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చేశారు. స్టేషన్ లోపల, బయట ఖాళీ స్థలంలో రకరకాల మొక్కలు నాటించి, వాటిని క్రమ పద్ధతిలో పెంచుతున్నారు. దీనివల్ల స్టేషన్ ఒక పార్కును తలపిస్తూ బాధితులకు మానసిక ప్రశాంతతను ఇస్తోంది. పాత భవనానికి కొత్త రంగులు అద్ది, పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. స్టేషన్ లోపలికి వెళ్లగానే ఒక సానుకూల వాతావరణం కనిపించేలా తీర్చిదిద్దారు. ?పోలీస్ స్టేషన్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటే, అక్కడికి వచ్చే బాధితులకు భయం పోయి భరోసా కలుగుతుంది. ఎస్ఐ గోవర్ధన్ చేపట్టిన ఈ పనులు కేవలం భౌతిక మార్పులే కావు, ప్రజలకు, పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే సామాజిక మార్పులుగా కూడా చూడాలి. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఇప్పుడు జిల్లాలోనే ఒక మోడల్ స్టేషన్‌గా నిలుస్తోంది. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, సామాజిక బాధ్యతలో మెత్తని మనసు చాటుకుంటున్న ఎస్ఐ గోవర్ధన్ తీరును చూసి ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరతను సాకుగా చూపకుండా, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన ఎస్ఐ గోవర్ధన్ చొరవ ఆదర్శనీయం.

# "హెల్మెట్ ఆన్ లైఫ్ ఆన్ "






## హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయండి

## వైరా ఏసీపీ కార్యాలయం

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ వైరా పట్టణంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో ఈ ర్యాలీ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏసీపీ చేతుల మీదుగా హెల్మెట్ పంపిణి చేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై లు రామారావు, సూరాజ్, వెంకటకృష్ణ, వీరేందర్ పాల్గొన్నారు.

# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ 1982 లో తెలంగాణ గడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున ఎంతో ప్రతిస్టాత్మకంగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల కొరకు ఈ పార్టీని స్థాపించారని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, కిలో రెండు రూపాయలు బియ్యం, వృద్ధులకు పింఛన్, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదారణ పొందిన పార్టీ అని కొనియాడారు, నేటికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు పలు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు, అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పాదయాత్రగా బయలుదేరి నివాళులర్పించారు, అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు ల స్పీచ్ తిలకించడం జరిగింది, అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి వచ్చిన సీనియర్ నాయకులకు అడ్ హక్ కమిటీ సభ్యులు మరియు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారికి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమ వాసు, మందడపు సుధాకర్, మంద వెంకటనారాయణ, మండపూడి శ్రీనివాస్, గుండెపిన్ని నాగేశ్వరరావు, చింతనిప్పు నాగేశ్వరరావు, మీగడ రామారావు, నాగార్జున శ్రీనివాస్, రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, చలసాని ఝాన్సీ, నల్లమల రంజిత్, కన్నేటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, నున్నా నవీన్, బ్రహ్మం, నల్లమల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

## వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** గాంధీ చౌక్ చాంబర్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘం భవనం నందు ఆదివారం వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇమ్మీడియేట్ పాస్ట్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ కొత్త వెంకటేశ్వర్ రావు ( ఇంటర్నేషనల్ డైరెక్టర్ ) , 36వ డివిజన్ కార్పొరేటర్ ఉ జోన్ చైర్మన్ వి ఎన్ పసుమర్తి రామ్మోహన్ రావు , గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చినా రు . ఈ కార్యక్రమానికి శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ రోబోటిక్ మోకీలు మార్పిడి , ఆర్థ్రోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా. రాకేష్ కొమురవెల్లి , డా. భరత్ రెడ్డి కట్ట , డా. అన్వేష్ గౌడ్ సి హెచ్ పాల్గొని ఉచితంగా 3000/- వేల రూపాయలు విలువగల బి.ఎం.డి. పరిక్ష లు మరియు మందులతో పాటు మోకాలి నొప్పి , తుంటి నొప్పి ఇతర ఎముకల , కీళ్ళ సమస్యలు ఉన్నవారికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ అందించారు . సుమారు 500 పై చిలుకు పాల్గొన్నారు . ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నుండి పసుమర్తి శ్రీనివాస రావు ప్రెసిడెంట్ వీసీ ఖమ్మం , వెచ్చ కృష్ణ మోహన్ సెక్రటరీ వీసీ ఖమ్మం , బూర్గుల యస్వంత్ రాజీవ్ ట్రేసరర్ వీసీ ఖమ్మం , వాసవి క్లబ్ గాంధీ చౌక్ నుండి బోనగిరి సురేఖ ప్రెసిడెంట్ వీసీ గాంధీ చౌక్ , వేముల లత సెక్రటరీ వీసీ గాంధీ చౌక్ , ధన్నారపు లక్ష్మి భవాని ట్రేసరర్ వీసీ గాంధీ చౌక్ , వెచ్చ వీణ , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ జగన్ , గుంటుపల్లి దివాకర్ గుప్తా , వెచ్చ హరిబాబు. దాస శ్రీనివాసరావు , బుర్ల పుల్లారావు , ఆకుల సతీష్ , కాజా వెంకటేశ్వర్లు కాకరపర్తి సూర్యం. గన్నారపు నాగేశ్వరరావు., కొంకి మల్ల మృత్యుంజయరావు , విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# 30న ఎస్సీల సంక్షేమ పథకాల అమలకై మాదిగ దండోరా టిఎస్ నిరాహార దీక్ష

## ఎల్ వి ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి,దళితరత్న అవార్డు గ్రహీత





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఈనెల 30వ తారీఖున హైదరాబాదులో జరగబోయే నిరాహార దీక్ష కు ప్రతి గ్రామం నుండి మాదిగ మాదిగ ఉపకులాల అందరూ కలిసి మన హక్కుల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ముస్లిం లా సబ్ ప్లాన్ నిధుల కొరకు దళిత బంధు బదులు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తానన్నారు ఇంతవరకు ప్రభుత్వం ఇవ్వలేదు మాదిగల సబ్ ప్లాన్ నిధుల కొరకు 15 వేల కోట్లు కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో సమాధుల జాగా లేని గ్రామాలలో వెంటనే సమాధుల జాగా కేటాయించాలి గ్రామస్థాయి నుండి కార్పొరేషన్ ఫర్ ది వరకు పారిశుద్ధ కార్మికులను నాలుగవ తరగతి కార్మికులుగా గుర్తించాలి వారికి 20 వేల రూపాయలు జీతం గా ప్రకటించాలి జీవో నెంబర్ 58,59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలి అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏ స్కీము పెట్టిన ముందుగా గ్రామాలలో లేని కుటుంబాలకు మొదటి దబాగా సెలక్షన్స్ చేసి మంజూరు చేయాలి హైదరాబాదులో జరగబోయే నిరాహార దీక్ష కార్యక్రమంలో చాలా సమస్యల మీద నిరాహార దీక్ష జరగబోతుంది కావున అందరూ ఆహ్వానితులే ఈ యొక్క నిరాహార దీక్షను జయప్రదంచేయ వలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం మాదిగ సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరరావు హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబు మాదిగ సీనియర్ నాయకులు తగరం ఆదామాదిగా శ్రీను సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలభై నాలుగు వసంతాల తెలుగుదేశం పార్టీ.... తెలుగు తమ్ముళ్ళ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు





**విజేత మామడ:** తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో దివంగత ఎన్టీఆర్ మార్చి ఇరవైతొమ్మిది 1982లో స్థాపించిన తెలుగుదేశం పార్టీ నలభైనాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుని నలభై ఐదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని తెదేపా కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ వద్ద ఆదివారం రోజున ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాఆవిష్కరణ చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... జాతీయ పార్టీల ఆధిపత్యం ఉన్న రోజుల్లో ఆరుపదుల వయస్సులో ప్రాంతీయ పార్టీని స్థాపించి యువకులు రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహం అందించిన మహనీయుడు రామారావు. ఆయన అభిమానులుగా ఉన్న తాము రాజకీయాల్లో ఎన్ని మార్పులు వచ్చినా, ఆటుపోట్లు వచ్చినా ప్రాంతీయ పార్టీల ఉనికి లేకుండా పోయినాగాని తట్టుకుని టీడీపీ జెండా వదలకుండా నిలబడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్,పట్టణ అధ్యక్షులు సిరికొండ రమేష్. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు సిదుకు భీమ్ రెడ్డి, మామడ మండల అధ్యక్షులు షేక్ మౌలానా పెంట రాజేందర్,సురేష్,గఫూర్, బాసకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తుప్పర గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం చిన్న తుప్పర గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సర్పంచ్ గొల్లూరి రాజు, మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ఎందుకు సహకరించిన ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సౌమ్య, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శివ, విశ్వప్రసాద్, సిస్టర్ సింధు సరిత ప్రత్యూష,ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్,పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీదేవి, యువకులు రాఘవేందర్, పవన్ రాజు,సుశాంత్, రఘు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# ముత్యాలమ్మ గుడికి 'స్థల' దానం

## 60 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తుళ్లూరి దంపతులు

## విరాళం విలువ రూ. 6 లక్షలు. దాతలకు ఘన సన్మానం



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయ విస్తరణకు అదే డివిజన్ లో నివాసం ఉంటున్న తుళ్లూరి మాధవరావు - కోటేశ్వరి దంపతులు విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా సుమారు రూ. 6 లక్షలు విలువ చేసే 60 గజాల తమ స్థలాన్ని ఆలయానికి విరాళంగా ఇస్తున్నట్లు స్థల పత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు. తుళ్ళూరి దంపతులకు అభినందన-ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ. ఆలయ విస్తరణకు తమ వంతు సహాయంగా స్థలాన్ని దానం చేసిన మాధవరావు దంపతులను అభినందించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, నాగటి శ్రీనివాసరావు, శీలం వీరబాబు, గిరిశాల రామారావు, పందుల తిరుపతిరావు, భూక్యా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీయోను ప్రార్థన మందిరంలో అత్యంత వైభవంగా మట్టల ఆదివారం వేడుకలు



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని జియాన్ చర్చ్ (సీయోను ప్రార్థన మందిరం) లో మట్టల ఆదివారం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చర్చ్ సెక్రటరీ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు తరలివచ్చారు. ?ఆదివారం ఉదయం నుండే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాస్టర్ రవి రఘుయేలు దైవ సందేశాన్ని అందిస్తూ, క్రీస్తు వినయాన్ని, త్యాగాన్ని యేసుక్రీస్తు యెరూషలేములోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ పండుగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ?ప్రార్థనల అనంతరం సంఘం సభ్యులు, సండే స్కూల్ విద్యార్థులు, యవ్వనస్తులు పెద్ద సంఖ్యలో చేరి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చేతుల్లో మట్టలను పట్టుకుని హోసన్నా.జయం జయం అంటూ పాటలు పాడుతూ రామకృష్ణాపూర్ వీధుల వెంబడి కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో చర్చి వైస్ ప్రెసిడెంట్ దాసారపు భాస్కర్, కోశాధికారి మిట్టపల్లి సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు రాసపల్లి కరుణాకర్, గోద దావీదు, ఊట్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ త్వరగా కోలుకోవాలని సత్తుపల్లి కాంగ్రెస్ ప్రత్యేక పూజలు





**విజేత, సత్తుపల్లి :** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ ఇటీవల అనారోగ్యానికి గురైన నేపథ్యంలో ఆమె త్వరగా కోలుకోవాలని సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాయి. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నరావు ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, సోనియా గాంధీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నేత అని పేర్కొంటూ, ఆమె త్వరగా ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా , కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

## ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



**విజేత,పాపన్నపేట :** స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించిన పాపన్నపేట శ్రీవిద్య పాఠశాల ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికైనట్లు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్ లోని రామంతాపూర్ లో టీఎస్ గ్రామర్ హైస్కూల్లో విశ్వం ఎడ్యు టెక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో మెదక్ జిల్లా పాపన్నపేట నుండి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొన్నారు. వీరిలో ఫస్ట్ కేటగిరీలో పి. మనోహర్ (ప్రథమ బహుమతి), శ్రేష్టాక్షర (ద్వితీయ బహుమతి), అక్షిత్ కేటగిరి టు లో (ద్వితీయ బహుమతి) సాధించి జాతీయ స్థాయికి ఎంపికయినట్లు పేర్కొన్నారు. సైపోద్దీన్ రేసింగ్ స్టార్ గా విజయం సాధించారని తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను, వీరి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులు దుర్గ,విలాస్, జ్యోతిరాజ్, ప్రధాన్, షీలా, అనురాధ, అపూర్వ లను పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరస్పాండెంట్ నిట్టూరి నిటలాక్షప్ప, సుమన్ లు అభినందించారు.

# 3కె రన్ పోస్టర్ ఆవిష్కరణ

## డ్రగ్స్ మహమ్మారికి యువత దూరంగావుండాలి



**విజేత గజ్వేల్ :** ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 వ రోజున నిర్వహించబోయే యాంటీ డ్రగ్ అవేర్నెస్ లో భాగంగా నిర్వహించనున్న 3కె రన్ పోస్టర్ ను ఆదివారం రోజు ఉదయం సూర్య నమస్కారాల బృందంతో కలిసి ఆవిష్కరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రగ్స్ మహమ్మారి బారిలో పడి యువత తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. అది సమాజం పైన చెడు ప్రభావం చూపుతుంది. దాని బారిన పడకుండా యువత మంచి మార్గంలో ప్రయాణం చేయలని ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్,సూర్య నమస్కారాల బృందం సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారాల బృందం సభ్యులు నర్సింలు,బాల కుమార్,గాంధీ, చిన్న రెడ్డి,సుభాష్ రెడ్డి అదేవిధంగా ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పి.గోపాల్, వైస్ ప్రెసిడెంట్ కేతోజి వినోద్ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు నల్ల నవీన్, స్వామి,సభ్యులు భాస్కర్ సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిరక్షరాష్యత నిర్మూలనకు వయోజన ఉల్లాస్ పరీక్ష

## పరీక్షకేంద్రాన్ని పర్యవేక్షించిన ఉల్లాస్ పరిశీలకులు అనిత,ఏపిఎం జయమాలిని



**విజేత,షాద్నగర్ :** 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (చీ×ూూ) విద్యాశాఖ,సెర్ప్ శాఖ సమన్వయంతో ఆధ్వర్యంలో మండలం వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా లింగా రెడ్డి గూడ గ్రామంలో జరుగుతున్న కేంద్రాన్ని ఉల్లాస్ పరిశీలకులు అనిత,ఏపిఎం జయమాలిని తో కలసి పరిశీలించండం జరిగిందన్నారు. ఫరూక్ నగర్ మండలం వ్యాప్తంగా మొత్తం 47కేంద్రాలు ఏర్పాటు చేయగా, 17000 మంది అభ్యర్థులు పరీక్షలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవ భారత్ అక్షరాస్యత కార్యక్రమం దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కింద ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞాన మదింపు పరీక్షలు (ఖీలీచీూ)ఆన్లైన్/ఆఫ్లైన్ విధానంలో,మాతృభాషలో నిర్వహిస్తున్నారు. 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం ఈ కార్యక్రమం ఉదేశ్యం అన్నారు. ముఖ్యంగా అభ్యాసకులకు చదవడం,రాయడం, సంఖ్యా నైపుణ్యాలతో పాటు ప్రాథమిక జీవిత నైపుణ్యాలపై పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (చీ×ూూ) ద్వారా ధృవీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తో పాటు క్లస్టర్ సీసీలు,విఓఏ లు,ఉన్నారు.

# రోడ్డు పనుల నిర్లక్ష్యం దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి కెరెల్లిలో మెరుపు ధర్నా



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని కెరెల్లి గ్రామంలో రహదారి పనుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు ఆగ్రహంతో ఆదివారం మెరుపు ధర్నాకు దిగారు. తాండూరు హైదరాబాద్ రోడ్డుపై సుమారు గంటసేపు వాహనాలను నిలిపివేయడంతో ప్రయాణికులు, ముఖ్యంగా వృద్ధులు, ఆసుపత్రికి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల క్రితం సీసీ రోడ్డు నిర్మాణం పేరుతో తవ్విన రహదారి ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామం మొత్తం దుమ్ముతో కప్పుకుపోయింది. రోజూ భారీ వాహనాల రాకపోకల వల్ల ఎగిసిపడుతున్న దుమ్ము ఇళ్లలోకి, పాఠశాలలలోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా చిన్నారులు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, జలుబు వంటి అనారోగ్యాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ప్రభావంతో పంటల పెరుగుదల కూడా దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. పలుమార్లు సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో గ్రామస్థులు రోడ్డెక్కాల్సి వచ్చిందని తెలిపారు. సమాచారం అందుకున్న ధారూర్ ఎస్ఐ రాఘవేందర్ ఘటనాస్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి పనులను పూర్తి చేసి, గ్రామాన్ని దుమ్ము సమస్య నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరి





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** పి ఆర్ టి యు జిల్లా బాధ్యులు రాయల నరసింహారావు వారి తండ్రి,టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు వారి మామ,మోరంపూడి సత్యనారాయణ రిటైర్డ్ ఎంఈఓ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈజెఎసి సెక్రటరీ జనరల్ టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగ వేలాద్రి, టీజీవో మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు జి నరేందర్, ట్రెజరర్ ఎస్ రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్. కలిసి సంతాపం తెలియజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చొప్పదండి పోలీసుల కృషి



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణ పోలీస్ ల ఆధ్వర్యంలో ఆదివారం మూడో విడత రోడ్డు భద్రత వారత్సవాల్లో భాగంగా అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం చొప్పదండి పట్టణంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గుర్తించడానికి వీలుగా రోడ్డుపై తెల్లటి లైన్లు పెయింట్ వేసి ఏర్పాటు చేశారు ప్రయాణాల్లో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వేగ నియంత్రణలను పాటిస్తూ అప్రమత్తంగా ప్రమాదాలకు గురికాకుండా వాహనాలను నడపాలని స్థానిక ఎస్సై నరేష్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు

# ఏడుపాయల వనదుర్గా భవానీ దర్శించిన కలెక్టర్ దంపతులు





**విజేత, మెదక్ జిల్లా ప్రతినిధి :** మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వన దుర్గ భవాని మాత విరాజిల్లుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి, వారి పేర ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గా భవానీ ఆలయం అత్యంత గౌరవనీయమైన క్షేత్రమని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని, ముఖ్యంగా ఆదివారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం, సిబ్బంది శ్రీనివాస్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.ఒట

# రామకోటి రామరాజుకు జాతీయ ఉగాది పురస్కారం

30యేండ్ల నిర్విరామ కృషి పట్టుదలే కారణం
రామకోటి సంస్థను స్థాపించి
లక్షలాది భక్తుల తయారుచేసిన ఘనత
చదువు రాని వారితో సైతం
కోటి రామనామాలు లిఖింపజెపించిన ఘనత
గోటి తలంబ్రాలను
భక్తులకు పరిచయం చేపించిన ఘనత
భద్రాచల రామయ్య కల్యానానికి
గోటి తలంబ్రాలు అందించిన ఘనత
500కోట్ల లిఖిత రామనామాలు
పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం
భద్రాచల దేవస్థానంచ
మరో భక్త రామదాసుగా బిరుదు





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన అపర రామభక్తుడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఆదివారం నాడు కరీంనగర్ లొ తెలుగు వెలుగు జాతీయ సాహితీ సంస్థ వారు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతిభా వంతులు పాల్గొన్నారు. మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన రామకోటి రామరాజు భక్తి రంగంలో విశేష సేవలు అందించినందుకు కరీంనగర్ లొ ఆదివారం నాడు ఉగాది జాతీయ పురస్కారాన్ని నంది అవార్డును, సన్మాన పత్రాన్ని సంస్థ అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్,ముఖ్య అతిథి ఆర్.ఎస్ నందా,సినీ నటి రాధిక చేతుల మీదుగా అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు ప్రసంగిస్తూ ప్రతి వ్యక్తిని అధ్యాత్మికం వైపు నడిచెలా ప్రేరేపింపజేసి వారిచే రామకోటి రామ నామాన్ని కోట్లాది సంఖ్యలో లిఖింపజెపించి వారిని ధార్మిక మార్గంలొ నడిపించడం అభినందనీయం అన్నారు.గత 30యేండ్ల నుండి చేస్తున్న నిర్విరామ కృషి అమోఘం అన్నారు.రామ నామమే ప్రాణమని 500కోట్లకు పైగా రామ నామాలు లిఖింపజెపించి 1000కోట్లకు శ్రీకారం చుట్టిన ధార్మిక యువ కెరటం అధ్యాత్మిక వేత్త రామకోటి రామరాజు నేటి యువతకు ఆదర్శం అన్నారు.గత 4 సంవత్సరాలనుండి భద్రాచలం సీతారాముల కళ్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి గోటి తలంబ్రాలు మరియు ముత్యాల తలంబ్రాలును భక్తులకు పరిచయం చేసి అందించి రామభక్తిని చాటుకుంటున్నారని కొనియాడారు.

# క్రీడల వల్ల యువతకు మానసిక ఉల్లాసం



కల్వకోల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 8 ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ , రవి,





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో ఆదివారం కల్వకొల్ ప్రీమియర్ లీగ్ సీజన్లో --8 టోర్నమెంట్‌లో భాగంగా క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి,ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. క్రికెట్ కేవలం ఆట మాత్రమే కాకుండా, మనసులను గెలుచుకునే సాధనమని పేర్కొన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. "ఆరోగ్యం ఉంటేనే మన కలలు నెరవేరుతాయి. క్రీడే ఆరోగ్యం... ఆరోగ్యమే మహాభాగ్యం" అని అన్నారు. గెలుపు ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తి ఎప్పుడూ గెలవాలని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామ యువత ఫిట్‌గా ఉండటం, క్రమశిక్షణ పాటించడం, పరస్పరం సహకరించుకోవడం వంటి మంచి విలువలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, ఆటగాళ్లు, ప్రేక్షకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులిమామిడి జనార్ధన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, శిరీష మహేందర్, మంగా శ్రీనివాస్, స్వాతి శేఖర్, రాధా కుమార్, శివకుమార్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు అరటి వెంకటేష్, పులిమామిడి వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, గోవర్ధన్, తిరుమల రాజశేఖర్, రాజ్ కుమార్, బక్కని నాగరాజ్, శ్రీశైలం తదితరులు హాజరయ్యారు.

# సికింద్రాబాద్ లో సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి సందడి...



శ్రీ వెంకటరమణ గోల్డ్ అండ్ డైమండ్స్ షాపు ను ప్రారంభించిన నటి లావణ్య త్రిపాఠి...





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రముఖ సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి సికింద్రాబాద్ లో సందడి చేశారు. సికింద్రాబాద్ ఆర్.పి.రోడ్ లో శ్రీ వెంకట రమణ గోల్డ్ అండ్ డైమండ్స్ 14వ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సినీనటి లావణ్య త్రిపాఠి ప్రత్యేక అతిథిగా విచ్చేసి గ్రాండ్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మనీష్ మాట్లాడుతూ శ్రీ వెంకటరమణ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ సంప్రదాయం, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే బంగారం వజ్రాభరణాలతో వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందిస్తోందనీ అన్నారు. కొత్తగా ప్రారంభిం చిన ఈ స్టార్ లో డైమండ్స్ రూ.46,999లు,1000 గ్రామ్స్ సిల్వర్ ఆర్టికల్స్ కొంటే 100 గ్రామ్స్ సిల్వర్ ఆర్టికల్స్ ఫ్రీ, బ్రైడల్ ఆఫర్ కింద 200 గ్రామ్స్ కొనుగోలు పై బ్రైడల్ గోల్డ్ జెవెల్లరీ హనీమూన్ ట్రిప్,500 కొనుగోలుపై బ్రైడల్ గోల్డ్ జెవెల్లరీ దుబాయ్ ట్రిప్ ఇంకా లాబ్ గ్రోన్ డైమండ్ కొన్నవారికి టీవీ, ఏసీ, సిల్వర్ జ్యువలరీ ఐఫోన్, స్కూటీ అందిస్తున్నామని చెప్పారు. ఈ ఆఫర్ మార్చి 29 నుండి ఏప్రిల్ 5 వరికి మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధునికతతో కూడిన సంప్రదాయ డిజైన్లు, పెళ్లిళ్లు, వధూవరుల వేడుకలు ప్రత్యేక సందర్భాల కోసం విభిన్న కలెక్షన్లు ఈ స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయనీ అన్నారు.

# పద్మశాలి కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం నూతన అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, అనుమల్ల సత్యం కార్యవర్గ సభ్యులు ఆదివారం మార్కండేయ ఆలయం లో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా వల్లాల జగన్, కోశాధికారిగా దండె సత్యానందం తో పాటు యువజన సంఘం ప్రధానవకార్యదర్శిగా గుండేటి వెంకటరమణ, కోశాదికారిగా పొరండ్ల నితీష్, మిగతా కార్యవర్గ సభ్యుల ప్రమాణం చేశారు అనంతరం అద్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి అక్షయపాత్ర, పద్మశాలి కులం కమిటి హాల్, పద్మశాలి కుబుంబ సభ్యులను కలుపుకొని పాలనను కొనసాగిస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పెద్దపెల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా జిల్లా అద్యక్షులు మెతుకు సత్యం, కరీంనగర్ కార్యవర్గం నగరపాలిక కౌన్సిలర్ వాసాల రమేష్, జిల్లా యువజన సంఘం అద్యక్షులు. వల్లాల క్రిష్ణహరి ,ఎలిగేటి తిరుపతి, గౌరవ అద్యక్షులు దండె రాజయ్య, ఎన్నం మునిందర్, దూస రాము, బోగ హరికిషన్,వల్లాల నగేష్, మంచికట్ల విఠల్,మల్లేశం, మారం పెల్లి నాగభూషణం, దండె లింగన్న సిరిపురం ఆనందం, పట్టణ,యువజన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఎలక్షన్స్ ఆఫీసర్స్ కళ్యాణడపు శంకరయ్య,దూస లక్ష్మినర్సయ్య, ఉడుత శంకరయ్య చొప్పదండి పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# పోలవరంలో టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం... మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ



**విజేత పోలవరం :** ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆదేశాల మేరకు పోలవరం మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ఆదివారం ఏటుగటు సెంటర్లో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తిచేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏటుగట్టు సెంటర్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ)మాట్లాడుతూ.. సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని ఆయన అన్నారు . మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులను పూలమాలతో, శా లువాలతో మండల అధ్యక్షులు సత్కరించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కుంచె దొరబాబు, కుంజం సుభాషిణి, ఆకుల రాజా, పోతుల శ్రీను, పిల్లి నాగరాజు, పాదం ప్రసాద్, రెల్లి కొండబాబు, జల్లేపల్లి నరసింహారావు, నల్లా రాంబాబు, తెల్లం సూర్య చంద్రం, ఇళ్ళ వెంకటేశ్వరరావు, సుధీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

అక్షర విజేత

సోమవారం-30-మార్చి-2026

## జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు సి.యం. ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మాసాయిపేటలోనీ చెట్లతిమ్మాయిపల్లిలో ఉచిత వైద్య శిబిరం





**విజేత, మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లోని చెట్లతీమ్మాయిపల్లిలో పేదవారికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు సి.ఎం.ఆర్ హాస్పటల్ కండ్లకోయ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ అంసి మనోహర్,జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చెట్ల తిమ్మాయిపల్లిలో సుమార్ 130 మంది ప్రజలకు అవసరమైన రక్త మరియు షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి నిపుణులైన వైద్యులచే మందులు ఇవ్వడం జరిగినది అని తెలుపడం జరిగినది. అంతేగాక ఆధునిక వైద్యం అవసరమైన వారికి రెండు రోజులలో బస్ సౌకర్యం ఉచితంగా కల్పించి సి.యం.ఆర్ హాస్పిటల్ నందు వైద్యం అందించడం జరుగుతుంది అని తెలుపడం జరిగినది.చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ అంసి మనోహర్ నాయక్ మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ఈ కాలంలో ఎంతో ఖరీదైన విద్యా వైద్యం విషయంలో సామాజిక సేవ చేస్తున్నందుకు అభినందనలు తెలపడం జరిగింది. అలాగే నిపుణులైన వైద్యులచే మెడికల్ క్యాంపు మా గ్రామంలో ఏర్పాటు చేసినందుకు సి.యం.ఆర్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## కోటగుళ్లలో నేరేడుచర్ల ఎస్ఐ దంపతుల పూజలు





**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఎస్ఐ అజ్మీర రవీందర్, పార్వతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి మొదట గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఎస్ఐ దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## గాగిరెడ్డిపల్లె కళాకారుల నూతన కమిటీ ఎన్నిక





**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లె గ్రామంలో కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా దేవనూరు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గందె రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కళాకారులు బొమ్మగాని రాజ బహదూర్, కూన రవి,సుధగోని మధు,బుర్ర పరశురాములు, మోలుగూరు కుమారస్వామి, బొమ్మగాని మధుసూదన్, కూన వెంకటేష్, దేవనూరు బ్రహ్మం,మెరుగు రమేష్, బొమ్మగాని రాజశేఖర్, శ్రీరాముల రాజా చారి, మెరుగు చంద్రయ్య, మోలుగూరి రవి, మొలుగూరి లింగం, తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కమిటీ మున్ముందు ప్రాచీన కళలను సంస్కృతి, సంప్రదాయాలను, ఇతిహాస, జానపదాలను వారి నటనల రూపంలో ప్రజలందరికీ తెలియజేస్తూ అందరి మన్ననలు పొందుతూ సమాజ మనుగాడకై కృషి చేయాలని కోరారు

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి విరాళం అందజేసిన సంఘ సేవకులు.!

### బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థిజాలగం రాకేష్!!






**విజేత,శివంపేట :** కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా అయ్యప్పపడిపూజ మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కమిటీ సభ్యుల విజ్ఞప్తి చేశారు. కమిటీ సభ్యుల కోరిక మేరకు మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి 11000 వేల రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని, మనమందరము ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలు కలగాలని అయ్యప్ప స్వామిని కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి కృపతో పోతుగల్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..

### పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో రేగొండ మండలం లోని ఎంతోప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. పోతుగల్ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పలువురు వార్డు సభ్యులుఉపసర్పంచ్: రేణుకుంట్ల రవి వార్డు మెంబర్లు: 1. బొల్లపల్లి రాజుకుమార్ . నరెడ్ల రాధ - రమేష్ (2వ వార్డు) నరెడ్ల మల్లేష్ (3వ వార్డు)ఆరెల్లి సుమలత - రాజేంద్ర ప్రసాద్ (4వ వార్డు) రేణుకుంట్ల శ్రీకాంత్ (5వ వార్డు) దార విజయ - ఓదెలు (6వ వార్డు) ఓరుగంటి రజిత - సమ్మయ్య (8వ వార్డు) పాల్గొన్నారు.

# అక్రమంగా వెంచర్ లోకి చొరబడి సెక్యూరిటీ సిబ్బందిపై దౌర్జన్యం

### మా భూములు మాకు కావాలి అంటూ గట్టిగా స్లొగన్స్ చేసిన గుంపుగా వచ్చిన వ్యక్తులు.

### ఎవరు అడ్డు వచ్చినా వారి అంతు చూస్తాం అంటూ రాద్ధాంతం.

### ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నాదర్ గుల్ గ్రామ రెవెన్యూ లోని సర్వే నెంబరు.613 లో గల కోహినూరు వెంచర్ కి కొద్ది మంది గ్రామస్తులను తీసుకొని అక్రమంగా వెంచర్ లోకి చొరబడి అక్కడున్న సెక్యూరిటీ వాళ్ళని భయభ్రాంతులకు గురిచేసి అసాంఘిక కార్యక్రమాలు చేసే ప్రయత్నంలో గుంపుగా ఏర్పడిన కొద్దిమంది వ్యక్తులపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో షేక్ మహమ్మద్ ఫిర్యాదు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో నాదర్గుల్ గ్రామానికి చెందిన వ్యక్తులైన మంత్రి మహేష్, చిర్ర రాజు, బోద్రమోని భాస్కర్, వంక ప్రభాకర్, తిరుపతి భాస్కర్, బోయని శివప్రసాద్ లు మరి కొంతమంది తో పాటు నాదర్గుల్ గ్రామ రైతులను వెంట తీసుకొని సర్వే నంబర్.613 లో గల కోహినూరు వెంచర్ లోకి అక్రమంగా చొరబడి అక్కడున్న సెక్యూరిటీ వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి మా భూములు మాకు కావాలి అంటూ గట్టిగా స్లొగన్స్ ఇస్తూ ఎవరు అడ్డు వచ్చినా వారి అంతు చూస్తాం అని రెచ్చగొట్టే విధంగా ప్రజలను ఉద్రేక పరుస్తూ అసాంఘిక కార్యకలాపాలు చేసేందుకు ప్రయత్నం చేసిన పై ఆరుగురు వ్యక్తులు మరికొంత మందిపై ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదుపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిభట్ల సీఐ రవికుమార్ తెలిపారు.

# ఘనంగా ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులకు సన్మానం

### గౌడ జన హక్కుల కోసం పోరాటం చేయాలి



**విజేత,పెద్దపల్లి :** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు, జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ఆదివారం పెద్దపల్లి పట్టణ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో గెలుపొందిన సుమారు 206 మంది సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు, 56 మంది జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రప్రభుత్వం అమలు చేసే దిశగా సంఘాల కతీతంగా గీత కార్మికుల కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. 30 నెలల నుండి గీత కార్మికులకు తాటి చెట్టుపై నుంచి మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు పరిహారం అందించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని కోరారు. గౌడ సంఘంలో అనేక సంఘాలు పుట్టుకొస్తుంది అని అనడం కాదని సంఘాలు ఎక్కువగా కావడం అంటే చైతన్యం ఎక్కువగా ఉందని అర్థం చేసుకోవాలని అన్నారు. గౌడ సంఘంలో మొదటి నుంచి చైతన్యవంతమైన కుటుంబాల ఎక్కువగానే సాయుధ పోరాటం మొదలుకొని నేటి నక్సల్బరి వరకు, తెలంగాణ ఉద్యమంలో సైతం క్రియాశీల పాత్ర పోషించారని గుర్తు చేశారు.అన్నారు. గౌడ జాతి బిడ్డలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదిగినప్పుడే ఇతరులకు న్యాయం చేయగలుగుతారని ఎదగాలని కోరారు. 2029 లో నూతన అసెంబ్లీలో ఏర్పడనున్నాయని, మహిళలకు 33% రిజర్వేషన్లు వస్తుండడంతో ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా గౌడులు దాన్ని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మాజీ ఎంపీ ధర్మ బిక్షం మాజీ ఎమ్మెల్యే దేశం చిన్న మల్లయ్య లను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సామాజిక ఉద్యమాలకు పురుడు పోసుకుంటుందని బీసీ నాయకత్వానికి గౌడ్ ప్రాతినిధ్యం వహించడమే కాకుండా పెద్దన్న పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారి తరంగా పని చేస్తే భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతరి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, రాజమౌళి గౌడ్, నిర్వాహకులు జాగిరి అంజన్ కుమార్, బాలసాని ఈశ్వర్ గౌడ్, బాలసాని పరశురాములు గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, భూషణ వేణ సురేష్ గౌడ్, బాలసాని వెంకటేశం, వేగోళపు శంకర్ గౌడ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, భూషణ వేణ సురేష్ గౌడ్, జక్కే విష్ణువర్ధన్ గౌడ్, దూలం సతీష్ గౌడ్, సుద్దాల సతీష్ గౌడ్, ఏడుకొండ రమేష్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, తోడేటి సదానందం గౌడ్, కోల నర్సా గౌడ్, వెంగలి తిరుపతి గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మేడగోని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు గాలికి.. ఇసుక మాఫియా గుప్పిట్లో గుర్రలకుంట!





### గ్రామ స్వరాజ్యం సాక్షిగా.. అధికారుల 'నిర్లక్ష్యపు' నీడలో సర్పంచ్-ఉపసర్పంచ్ మాయాజాలం!

### నిధుల మళ్లింపు: ఖాళీ అవుతున్న పంచాయతీ ఖజానా మండిపడుతున్న జనం!

**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం సీతారాంపురం పంచాయతీ పరిధిలోని గుర్రాలకుంట ఇసుక ర్యాంపులో అక్రమ తవ్వకాలు రోజురోజుకు విస్తరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నాయి. నియమ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి ఇసుకను యథేచ్ఛగా తవ్వి తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు కూడా నిర్వహించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు సర్పంచ్, ఉపసర్పంచ్, మండల స్థాయి అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. స్థానికుల వాదన ప్రకారం, ఈ అక్రమ తవ్వకాల వ్యవహారం అధికారుల అనుమతి లేకుండా సాగడం అసాధ్యమని, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, కొంతమంది అధికారులు మాఫియాతో కుమ్మక్కయ్యారనే అనుమానాలు బలపడుతున్నాయి. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. అక్రమ తవ్వకాల దందా రాత్రింబవళ్లు కొనసాగింపు గుర్రాలకుంట ఇసుక ర్యాంపులో పగలు మాత్రమే కాకుండా రాత్రివేళల్లో కూడా భారీగా తవ్వకాలు జరుగుతున్నాయి. అధికారిక అనుమతులు లేకుండానే వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం లక్షల రూపాయల్లో మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుండగా పంచాయతీకి ఆదాయం లేక అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ట్రాక్టర్ల అల్లర్లు చట్టాలు కేవలం కాగితాలకే ఈ అక్రమ రవాణాలో వినియోగిస్తున్న వాహనాల పరిస్థితి మరింత ఆందోళనకరం రిజిస్ట్రేషన్ నంబర్లు లేని ట్రాక్టర్లు విరివిగా సంచారం నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై ప్రయాణం డ్రైవర్లకు సరైన లైసెన్సులు లేకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం ఇవి అన్నీ చట్టవ్యతిరేకమైన చర్యలే అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రజల ప్రాణాలకు ముప్పు ఇసుక రవాణా పేరుతో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపడం సాధారణంగా మారింది. గ్రామాల్లోని రహదారులపై వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనన్న భయాందోళనలు ప్రజల్లో నెలకొన్నాయి. శబ్ద కాలుష్యం -- గ్రామ జీవనానికి అంతరాయం ట్రాక్టర్లపై భారీ సౌండ్ బాక్సులు అమర్చి రాత్రివేళల్లో గ్రామాల్లో సంచారం చేయడం వల్ల శబ్ద కాలుష్యం పెరిగింది. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం అసౌకర్యమే కాకుండా గ్రామ శాంతిభద్రతలకు కూడా విఘాతం కలిగిస్తోంది. పంచాయతీ అభివృద్ధికి గండి అక్రమ తవ్వకాల వల్ల పంచాయతీకి రావాల్సిన ఆదాయం పూర్తిగా మాఫియాకే చేరుతోంది గ్రామంలో రోడ్లు, కాలువలు, తాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాలు నిలిచిపోయాయి అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ కొందరు వ్యక్తుల లాభం కోసం జరుగుతున్న ఈ దందాపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం అనుమానాలకు తావు ఈ వ్యవహారం పై స్థానికులు లేవనెత్తుతున్న ప్రధాన ప్రశ్నలు సర్పంచ్, ఉపసర్పంచ్‌కు ఈ విషయం తెలియదా మండల స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు ఇన్ని అక్రమాలు జరుగుతున్నా కేసులు ఎందుకు నమోదు కావడం లేదు ఈ ప్రశ్నలకు సమాధానం లేకపోవడం వల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు మాఫియాతో కుమ్మక్కయ్యారన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఏళ్లుగా కొనసాగుతున్న దందా గుర్రాలకుంట ఇసుక ర్యాంపులో అక్రమ తవ్వకాలు ఒక్కరోజు విషయం కాదు. ఇది చాలా కాలంగా కొనసాగుతున్న వ్యవహారం. ప్రతి సారి ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాత్కాలికంగా మాత్రమే చర్యలు తీసుకొని మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రజల డిమాండ్ -- తక్షణ చర్యలు అవసరంస్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్న ముఖ్యమైన అంశాలు:గుర్రాలకుంట ఇసుక ర్యాంపుపై ప్రత్యేక దాడులు నిర్వహించాలిఅక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి లైసెన్స్ లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవాలి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాలి బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి ముగింపు చర్యలు తీసుకుంటారా గుర్రాలకుంట ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమ తవ్వకాలు కేవలం ప్రభుత్వ ఆదాయానికే కాకుండా గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులపై వస్తున్న ఆరోపణలు పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ ఇసుక మాఫియాను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది

# విషతుల్యంగా మారుతున్న మొక్కజొన్న మేత.. పశువుల మృత్యుఘోష!

### వైద్యం అందుతున్నా ఆగని మూగజీవాల మరణమృదంగం!

**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలంలో విత్తనోత్పత్తి (సీడ్ పొడక్షన్ ) కోసం సాగు చేసిన మొక్కజొన్న చొప్పను పశువులకు మేతగా వేయడం వల్ల పశువులు మృత్యువాత పడుతున్న ఘటనలు రైతాంగాన్ని కలవరపెడుతున్నాయి. దీనిపై స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ  మాట్లాడుతూ రైతులకు కీలక సూచనలు చేశారు.మరణాలకు అసలు కారణం: 'నైట్రేట్' విషం ?పశు వైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ వివరణ సీడ్ మొక్కజొన్నలో నాణ్యమైన విత్తనాల కోసం రైతులు అధిక మొత్తంలో నత్రజని ఎరువులను వాడుతుంటారు. నిల్వ ఉండే విషం: మొక్కలు నేల నుండి గ్రహించిన నైట్రేట్లు పూర్తిగా ప్రోటీన్లుగా మారకముందే, ఆ చొప్పను కోసి పశువులకు వేయడం  మొక్కజొన్న మోగిలో గుళికలు వేయడం ఆ గుళికలు ఆ మొక్కలోనే ఉండటం వల్ల ఈ ప్రమాదం జరుగుతుంది. రక్తంలో మార్పు: పశువు కడుపులోకి వెళ్ళిన ఈ నైట్రేట్లు రక్తంలోని ఆక్సిజన్ సరఫరాను నిలిపివేస్తాయి. దీనివల్ల పశువుకు ఊపిరాడక, కేవలం గంటల వ్యవధిలోనే మరణిస్తుంది. ఎంత వైద్యం అందించిన. పశువులు బతకడం చాలా కష్టం అని, ఈ సంవత్సరం కాలంలో ఎక్కువగా పశువులు మృత్యువాత పడుతున్నాయి. ఈ సీడ్ మొక్కజొన్న కర్రలలో నైట్రేట్ అనే పాయిజన్ ఉంటుంది కాబట్టి ఈ సీడ్ మొక్కజొన్న పశువులకు వేయవద్దని పశు వైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ తెలిపారు.

**పశువైద్యాధికారి ముఖ్య సూచనలు:**



సీడ్ మొక్కజొన్న చొప్పను  పశువులకు అస్సలు వేయకూడదు . ఎండ తగలడం వల్ల అందులోని నైట్రేట్ల ప్రభావం తగ్గుతుందని రైతులకు తెలిపారు.

"సీడ్ మొక్కజొన్న చొప్ప చూడటానికి ఆకర్షణీయంగా, పచ్చగా ఉన్నా అది పశువుల ప్రాణాలకు ముప్పు. పశువుల్లో వణుకు, నోటి వెంట నురగ, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కనిపిస్తే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు. మీ పాడి పశువుల ఆరోగ్యం కోసం ఈ సమాచారాన్ని తోటి రైతులకు కూడా చేరవేయండి. మీకు ఇంకా ఏదైనా సందేహం ఉంటే అడగగలరు.

**తక్షణ చికిత్స:** పశువు నోటి వెంట నురగ రావడం, వణుకు, కళ్లు నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే





మిథైలిన్ బ్లూ ఇంజెక్షన్ ఇవ్వాలని, రైతులకు ఇంకా ఎటువంటి సందేహాలు ఉన్నా పశువైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ ను సంప్రదించాలని సూచించారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్, అసైన్మెంట్ భూముల స్వాధీనం పై ఆందోళన



### మంత్రి దృష్టికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల రైతుల భూములను ప్రభావితం చేస్తున్న రీజినల్ రింగ్ రోడ్  ప్రాజెక్ట్ ప్రతిపాదిత అలైన్మెంట్‌పై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్  రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కీలక లేఖ రాశారు.గిర్మాపూర్, తోగర్పల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తండా, మాచేపల్లి, గోటిలగుట్ట తండా, గంగారం, శివన్నగూడెం తండా గ్రామాలకు చెందిన సుమారు 525 ఎకరాల వ్యవసాయ భూములు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రభావితం అవుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇందులో అధికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులే ఉన్నారని తెలిపారు.కేంద్ర మార్గదర్శకాల ప్రకారం వోఆర్ఆర్ నుంచి 40 కి.మీ దూరంలో ఉండాల్సిన ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ ప్రస్తుతం కేవలం 23 కి.మీ దూరంలో ప్రతిపాదించబడటం వల్ల గ్రామాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ భూములే రైతుల ప్రధాన జీవనోపాధి కాగా, సంవత్సరానికి రెండు పంటలు పండే సారవంతమైన భూమిని కోల్పోతే వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా విచారణలో ఎకరానికి 2 కోట్లు పరిహారం ఇస్తామని చెప్పినా అమలు కాలేదని, వాస్తవానికి ఎన్‌ఎచ్-65 సమీపంలోని ఈ భూముల మార్కెట్ విలువ ఎకరానికి రూ 6 8 కోట్లు ఉందని రైతులు పేర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల, ప్రభుత్వం మొదట నిర్ణయించిన అలైన్మెంట్‌ను కొనసాగించాలి లేదా ప్రస్తుత అలైన్మెంట్ కొనసాగితే రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరతో పరిహారం అందించాలని ఎమ్మెల్యే  విజ్ఞప్తి చేశారు.



CHINTA PRABHAKAR
Member of Legislative Assembly
(39-Sangareddy) Telangana

Residence :
H.No. 4-1-1/8/5
S S Enclave, Sadasivpet,
Dist. Sangareddy,
Telangana - 502291
Phone : 9849252626

| Sl No | Name of the mandal | Name of the village | Sy No | Acres |
|---|---|---|---|---|
| 1 | Sadasivpet | Aroor | 224,263,268 | 193.14 |
| 2 | Kandi | Cheriyal | 741 | 107.3450 |
| 3 | Kondapur | Munidevunipally | 92 | 293.17 |
| Total | | | | 593.655 |


ఇలాంటి పరిస్థితిలో దళితులు మరియు బలహీన వర్గాలకు చెందిన భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి బదులుగా, వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది.

అందువల్ల, ఈ అసైన్మెంట్ భూములను TGIICకు అప్పగించే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని మనవి చేస్తున్నాము.

దన్యవాదములు.

(చింత ప్రభాకర్)

శాసన సభ్యులు, సంగారెడ్డి.



CHINTA PRABHAKAR
Member of Legislative Assembly
(39-Sangareddy) Telangana

Residence :
H.No. 4-1-1/8/5
S S Enclave, Sadasivpet,

ప్రస్తుతం ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని TGIIC సంస్థకు అప్పగిస్తున్నట్లు గజిట్ నోటిఫికేషన్లో లో వచ్చింది ఇది తెలిసి రైతులు బయాందోళనలకు గురి అవుతున్నారు. ఈ భూములను భూమి లేని నిరుపేదలకు ఇచ్చినారు 1997 లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేతులమీదగా మునిదేవునిపల్లి లో  తరువాత ఆరూర్ మరియు మునిదేవునిపల్లి గ్రామాలకు సంబంధించి 2005 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ గారి చేతుల మీదగా భూమి లేని నిరుపేదలకు చట్టబద్ధంగా పట్టాలు ఇవ్వబడ్డాయి. ఈ భూములు వారి జీవనోపాధికి ఆధారం మాత్రమే కాకుండా, వారి ఆర్థిక స్థిరత్వానికి కూడా మూలస్తంభంగా ఉన్నాయి.

### అసైన్మెంట్ భూముల స్వాధీనం ప్రతిపాదనపై ఆందోళన

ఇదే సమయంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని అసైన్మెంట్ భూముల రక్షణపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరో లేఖ రాశారు.సదాశివపేట మండలం ఆరూర్, కంది మండలం చెరియాల, కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామాల్లోని సుమారు 593.655 ఎకరాల అసైన్మెంట్ భూములు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాలకు చెందినవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ భూముల్లో అధిక భాగం దళితులకు చెందినవిగా ఉండి, అవే వారి ప్రధాన జీవనాధారమని తెలిపారు.ప్రస్తుతం ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు అప్పగించే ప్రక్రియ గజిట్ నోటిఫికేషన్ ద్వారా వెలువడటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ భూములు 1997లో మరియు 2005లో భూమిలేని నిరుపేదలకు చట్టబద్ధంగా కేటాయించబడినవని గుర్తుచేశారు.ఈ భూములు కోల్పోతే బలహీన వర్గాల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, వారి ఆర్థిక స్థితి క్షీణించే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే  ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల, అసైన్మెంట్ భూములను టీజీఐఐసీకు అప్పగించే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ భూముల స్వాధీనం తప్పనిసరి అయితే, ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా న్యాయమైన పరిహారం ఇవ్వడమే కాకుండా, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం మరియు ఒక నివాస ప్లాట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్  కోరారు.

# రైతు బాంధవుడు ఎన్టీఆర్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు రైతుల సంక్షేమానికి బృహత్తర కార్యక్రమాలు చేపట్టి, రైతు బాంధవునిగా నిలిచారని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లిలో తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆ ర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్టీఆర్ నిరంతరం  తపించేవారని, ఆయన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ప్రస్తు త కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్న జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు బలపడాల ని,పరస్పరం స్నేహభావంతో మెలిగితేనే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగలమని అన్నారు. మూడు పార్టీల కలయికపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని అధికారంలోకి తెచ్చారని,వారి ఆశలు నెరవేర్చవలసిన బాధ్యత కూటమిలో మూడు పార్టీలపై ఉందన్నారు. అనవసర వివాదాలకు తావు లేకుండా, కూటమి ధర్మాన్ని పాటించాలని, ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరు కలిసి పని చేయాలని ఎమ్మెల్యే కోరారు,కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ టీడీపీ సీనియర్ నాయకులు,సర్పంచ్ పోతుల అన్నవరం, జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, మద్దాల మణికుమార్,వాడపల్లి సుబ్బరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పరిమి సురేష్, పసుమర్తి సత్యనారాయణ, కరటూరి గోవిందు,బేతిన గిరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, మద్దిపాటి ధర్మేంద్ర, పరిమి సూర్యనారాయణ, ఆలపాటి శేఖర్, బొల్లం రవి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

# మత్స్య సంపద వృద్ధికి కృషి చేయాలి

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రభుత్వం అందిస్తున్న పథకాల ను సద్వినియోగం చేసుకొని, మత్స్య సంపద వృద్ధి చెందేందు కు మత్స్యకారులు కృషి చేయాలని, తద్వారా వారి ఆదాయం పెంచుకోవాలని శాసనసభ్యులు,  ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం, పెదతాడేపల్లి  పెద్దచెరువులో చేపల పెంపకం నిమిత్తం ఆదివారం ఎమ్మెల్యే  చేపపిల్లలను వదిలారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా 40శాతం రాయితీపై చేప పిల్లలను మత్స్యకార సహకార సంఘాలకు అందజేస్తారని అన్నారు. ఇవి కొంత పెరిగిన తర్వాత మత్స్యకార సంఘాల కు చెందిన చెరువులకు పంపిణీ చేస్తారని తెలిపారు. మత్స్యకా ర కుటుంబాల జీవనోపాధి నిమిత్తం,వారి ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలియజేశారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మత్స్య సంపద పెంచాల న్నారు. పి.ఎం. ఎస్.ఎస్.వై. పథకం ద్వారా మత్స్యకారుల జీవనోపాధికి, కుటుంబ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో మత్స్యకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో సుమారు 1000 మత్స్యకార కుటుంబా లు ఉన్నాయని, వారందరికీ న్యాయం చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నోరున్న వాళ్ళదే రాజ్యం అన్నట్టుగా, మత్స్యకార సంఘాలకు కూడా తెలియకుం డా వ్యవహరించారని విమర్శిం చారు. మత్స్యకార సంఘాలకు ప్రభుత్వం అందించే రాయితీ లు,ఇతర సౌకర్యాలు దుర్విని యోగం కాకుండా, పారదర్శకంగా, ప్రతి ఒక్కరికి అందే విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మత్స్యకార సంఘాల ప్రతినిధులు కోరిన విధంగా చెరువుల పూడిక తీసేందుకుకు చర్యలు చేపడతామన్నారు.ఆయా గ్రామాల్లో చెరువుల అభివృద్ధికి, పూడిక తవ్వటానికి పంచాయ తీ తీర్మానాల ద్వారా పనులు చేపట్టాలని అన్నారు. కొందరు అభివృద్ధి



నిరోధకులు  అడ్డుపడుతుంటారని,  అలాంటి  వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. గతంలో చెరువు తవ్వాలన్నా, ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యేకి లంచం ఇవ్వాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి దౌర్భాగ్య పరిస్థితి లేదన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆయా గ్రామాల అభివృద్ధికి కేటాయించే విధంగా, నిజాయితీగా పనిచేస్తున్నామన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా, అభివృద్ధి చేయంగా తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మరణించిన మత్స్యకారులకు 10 లక్షలు పరిహారం ఇచ్చే విధంగా పవన్ కళ్యాణ్ హామీ నెరవేర్చారన్నా రు. ఎన్నికల వరకే రాజకీయా లు పరిమితమని, ఈ ఐదు సంవత్సరాలు కేవలం అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా పనిచేస్తామ ని అన్నారు. కూటమిలో మూ డు పార్టీలు బలంగా ఉండాలని, ఎవరూ అనవసర వ్యాఖ్యానాలు చేయవద్దని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని, ప్రజల మేలు కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ బాసటగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, పోతుల అన్నవరం,అడపా ప్రసాద్, ముత్యాల ఆంజనేయులు, మద్దాల మణికుమార్,వాడపల్లి సుబ్బరాజు, వర్తనపల్లి కాశి, పరిమి సురేష్, పసుమర్తి సత్యనారాయణ, కరటూరి గోవిందు,బేతిన గిరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, మద్దిపాటి ధర్మేంద్ర, ఆలపాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిన్న తుప్పర గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు




**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం చిన్న తుప్పర  గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సర్పంచ్  గొల్లూరి రాజు, మాట్లాడుతూ  ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు,  సహకరించిన  ప్రైమ్ కేర్  సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్  డాక్టర్ సౌమ్య, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్  శివ, విశ్వప్రసాద్, సిస్టర్  సింధు సరిత ప్రత్యూష, ధన్యవాదాలు తెలిపా, గ్రామంలో ఉన్న వృద్ధుల హెల్త్ సమస్యలపై అరికట్టడానికి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, , ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్,పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీదేవి, యువకులు రాఘవేందర్, పవన్ రాజు,సుశాంత్, రఘు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# 30 ఏళ్లుగా కట్టెల పొయ్యి పైనే ఇడ్లీ,దోశ... పొగకు అలవాటు అయినాము అంటున్న వెంకట సుబ్బమ్మ....



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** కట్టెల పొయ్యి పైన తయారు చేస్తున్న టిఫిన్స్ రుచిగా ఉంటాయని హోటల్ నిర్వాహకురాలు వెంకటసుబ్బమ్మ తెలిపారు. సదాశివపేట లోని పిఎస్ ఎంఎల్ కాలనీ వద్ద గత 30 సంవత్సరాలుగా హోటల్ నిర్వహిస్తున్నామని అన్నారు. మొదట మా అమ్మగారు హోటల్ నిర్వహించారని అప్పటినుండి కూడా కట్టెల పొయ్యి పైనే ఇడ్లీ దోశ, టిఫిన్ తయారు చేసేవారని వెంకటసుబ్బమ్మ అన్నారు. మా అమ్మగారి తర్వాత హోటల్ నిర్వహణలో గత 20 సంవత్సరాలుగా అదే కట్టెల పొయ్యి పైనే నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. దీనివల్ల పొగ వస్తున్నప్పటికీ అది మాకు అలవాటైపోయిందని ప్రస్తుతము కట్టెల పొయ్యి వలన నాకు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. ప్రస్తుత ఈ తరుణంలో ఇంటిలో కానీ హోటల్స్ లో కానీ కట్టెల పొయ్యి వాడాలంటే వారికి పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. మరి ఆనాడు నుండి వాడుతున్న వారి పనితనానికి సెల్యూట్ కొట్టాల్సిందే....

# పాత రోజులు గుర్తుకొస్తున్నాయి..



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** బతుకు కోసం తప్పని తిప్పలు... ఎన్ని కోటానుకోట్ల ఆస్తులు ఉన్నప్పటికీ ఆకలి తీర్చుకోవడానికి మాత్రం అన్నం కావాలి. ఆ బుక్కెడు బువ్వ కోసమే మనము ఎన్నో పడరాని పాట్లు పడతాము. చాలావరకు కరెంటు కూడా లేని అలనాడు పూరి గుడిసెల్లో పెంకుటిల్లు లో నివాసముంటూ, దోమల నివారణకు వేప వాయిలాకు తో పొగ పెట్టి, చల్లటి గాలి కోసం విసనకర్ర ఊదుకుంటూ ఆరుబయట పడుకునే ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి. పలు అంతస్తుల భవనాలు ఏసీ గదులలో నివాసం ఉంటున్న ఈనాటి వ్యక్తులు అప్పటి కష్టాలను తట్టుకోలేరు. చదువు కోసం కానీ పనుల కోసం కానీ కిలోమీటర్లు ప్రయాణం చేసే ఆ రోజులు ఎక్కడ.. పది అడుగులు కూడా వేయలేక ఏసీ కార్లలో ప్రయాణం చేస్తూ ఏసి గదులలో చదువుకుంటున్న ఈ రోజులు ఎక్కడ. కానీ కాలచక్రం ఎప్పుడూ ఒకేలా ఉండదు. మనము వద్దు అనుకున్న ఆ కాలచక్రం ఆగదు. ఇప్పుడు అదే విధంగా ఆ కట్టెల పొయ్యి పై పొగ గొట్టంతో ఊదుతూ వంట చేయడం కూడా తప్పదు అనే చెప్పవచ్చు.

# పిట్టల నరసింహ్మా కుటుంబానికి కంటేస్టేడ్ కౌన్సిలర్ శెట్టి శుభాషిని శివకుమార్ ఆర్థిక సహాయం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 6 వ వార్డులో ఇటీవల గుండెపోటుతో మరణించిన పిట్టల నర్సింహ్మా కుటుంబాన్ని సందర్శించి ఆయన మరణం పట్ల సంతాపం తెలిపిన కంటేస్టేడ్ కౌన్సిలర్ శెట్టి శుభాషిని శివకుమార్ క్వింటల్ బియ్యం, 10,000 /- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే ఇకముందు కూడా పిట్టల నరసింహ్మా ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు కాబట్టి చదువులకి అన్ని రకాలుగా ఆర్థిక సహాయం అందిస్తామని వారి కుటుంబానికి బరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ యూత్ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చెన్నై శంకర్ నేత్రలయ

ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం



**విజేత రామసముద్రం** : రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, పుంగనూరు.సేవా భారతి,రామసముద్రం ఆర్ ఎస్ ఎస్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్స ఆదివారం నిర్వహించారు ఈ ఉచిత కంటి శిబిరంలో మొత్తం ఒపీలు 70 మంది హాజరై అందు 30 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారని డాక్టర్ మురళి కృష్ణ తెలిపారు .డాక్టర్ మాట్లాడుతూ ఎంపికైన వారిని ఏప్రిల్ రెండవ తేదీ చెన్నై శంకర్ నేత్రాలయంనకు తీసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి వారి స్వస్థలాలకు చేర్చడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఏసి నారాయణరెడ్డి, కోశాధికారి సి,నర్సింహారెడ్డి,ఎం రాజశేఖర్ సేవా భారతి సభ్యులు ఎల్ నరసింహ గుప్తా, కె మల్లికార్జున రావు, సి రవీంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ,శంకర్ నేత్రాలయ వైద్య నిపుణులు మురళీకృష్ణ హేమానంద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో "బాహుబలి" ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** నియోజకవర్గ అభివృద్ధిలో P4 కార్యక్రమం కింద జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. గతంలో నిధుల కొరతతో సగంలో నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హైస్కూలు క్రీడా ప్రాంగణం వంటి ప్రాజెక్టులను దాదాపు రూ. 10 కోట్ల వ్యయంతో ప్రజా భాగస్వామ్యం తో పూర్తి చేసినందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలువురు మంత్రులు బొలిశెట్టి శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు శివంపేటలో తై బజార్ వేలం!!



**విజేత శివంపేట** : మండల కేంద్రమైన శివంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన తైబజార్ టెండర్ వేలం సోమవారం నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 2026 -27 సంవత్సరానికి సంబంధించిన తై బజార్ టెండర్ వేలం ను స్థానిక శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో బహిరంగ వేలం ఉంటుందని తెలిపారు. ఈ వేళములో పాల్గొనే ప్రతి ఒక్కరూ 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని వేళములో ఎవరి పాట ఎక్కువ ఉంటే వారికే ఇవ్వడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వికసిత్ భారత్ విద్యా ఆర్థిక అంశంపై రాష్ట్ర స్థాయిలో వరికొల్లు శ్రీ హర్షిణి ఎంపిక పై ప్రశంసలు

ఏజెన్సీలో వెలిసిన విద్యా కుసుమం"

ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు"



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఏజెన్సీలో విరిసిన విద్య కుసుమం. భారతదేశ విద్య,ఆర్థిక వ్యవస్థ లివికసిత్ భారత్" తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికై జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల ఇన్స్టిట్యూట్ లో వరి కొల్లు శ్రీ హర్షిణి జయశంకర్ భూపాలపల్లి జిల్లా లిఏజెన్సీలో విరిసిన విద్యా కుసుమం"అంశంపై ప్రసంగ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వరికొల్లు శ్రీ హర్షిణికి ప్రశంసించిన పలువురు ప్రముఖులు.ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ పలువురు నాయకులు, విద్య శాఖ అధికారులు, శ్రీహర్షిణి తండ్రి వరికొల్లు వీరబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన కూతురు ఇంత ఘనకీర్తి సాధించటానికి కారణమైన అధ్యాపక బృందానికి తనను వెన్నంటి ఉండి ప్రోత్సహించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, నాటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళీ ,నాటి ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత మండల విద్యాశాఖ మండల రవిందర రెడ్డి లకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవి కాలములో త్రాగు నీటి సమస్య లేకుండా చేస్తా







త్రాగు నీటి ఎద్దటి లేకుండా చేతి పంపులు రిపేరు చేయించడం జరుగుతుంది

మిషన్ భగీరథ నీటిని వృధా చెయ్యద్దు

లక్ష్మీదేవిపేట గ్రామములో వాడ వాడ తిరుగుతూ ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్

**విజేత:వెంకటాపూర్ (రామప్ప) :** లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని 99 రోజుల ప్రణాళికలో భాగంగా 12 వార్డులలోని నీటి సమస్యలను పర్యవేక్షిస్తూ నివారణ మార్గాన్ని అధికారులకు సూచిస్తున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతి-రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా ఉండాలని, ఇంటింటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి పలు సూచనలు చేసిన సర్పంచ్ వంశావతి రమేష్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకొళ్ల వెంకటేష్,గ్రామ కార్యదర్శి నాగరాజు,వార్డు సభ్యులు కడివేండి తిరుపతి,మడిపోజు మహేష్ అజ్మీరా రమేష్,గజవేణి రమేష్ గాజర్ల చరణ్ సోషల్ మీడియా బండ నితిన్ బీరెల్లి రవి తేజ తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రామసముద్రంలో ఘనంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**విజేతరామసముద్రం** : రామసముద్రం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కూటమి నేతలు, పాల్గొన్నారు. 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పచ్చిపెట్టారు, టిడిపి పార్టీఅధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ 9 నెలల్లో పార్టీ స్థాపించి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఎన్ టి ఆర్ పాలనలో రూ. 2కే కిలోబియ్యం, జనతా వస్త్రాలు, పేదలకుకిలో బియ్యం, పటేలు, పట్వారి వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించారని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 20శాతం మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యో గా ల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టిడిపి సొంతంఅని మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని ఎన్ టి ఆర్ అడుగు జాడల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పయనిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామి, మాజీ మండలటిడిపి అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి,గజ్జల సీతప్ప,రెడ్డి వారి ప్రదీప్ రెడ్డి,రైస్ మిల్ వెంకటరమణ రెడ్డి,ఇంజం వెంకటరమణ,హరినాథ్ రెడ్డి,ఆన్సర్ బాషా, గణేష్ ఆర్ టీసీ,చెంగారెడ్డి, బండ్ల జనార్ధన,జావెద్,రాంమూర్తి, శ్రీనాథ్ రెడ్డి, గుట్టపాల్యం తిప్పన్న,వాల్మీకి కిట్ట, జేసీబీ విశ్వనాథ్ రెడ్డి,రెడ్డెప్ప నాయుడు,నడింపల్లె రమేష్,అరవ శీనప్ప, పాలు శీన,ఎల్ శివ గుంతలపేట శంకర, పవన్,ఐ టి డి పి అశోక్ మణి, నాగరాజ,కైకల కృష్ణ మోహన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్వారీ గుంతలో మునిగి ఇద్దరు బాలురు మృతి ఎన్టీఆర్ కాలనీలో విషాదం





**విజేత, సత్తుపల్లి :** సరదాగా ఈతకు వెళ్లిన ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు గ్రావెల్ క్వారీ గుంతలోని నీటిలో మునిగి మృతి చెందిన విషాద ఘటన సత్తుపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన నాగబాబు (13), పులి దేవా (11) ఆదివారం మధ్యాహ్నం సమయంలో తమ గేదెలు మేపేందుకు స్నేహితుడు షేక్ సైదులతో కలిసి మెట్ట ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని గ్రావెల్ క్వారీ ప్రాంతానికి వెళ్లారు. ఈ సందర్భంగా గేదెలు మేస్తుండగా సరదాగా ఈత కొట్టేందుకు క్వారీ గుంతలోకి ఒక్కొక్కరుగా దూకారు. అయితే ఆ గుంతలో లోతు ఎక్కువగా ఉండడంతో బాలురు మునిగిపోతూ సహాయం కోసం కేకలు వేశారు.ఈ ఘటనను గమనించిన సుధారాణి అనే మహిళ వెంటనే స్పందించి తన చున్నీ సాయంతో షేక్ సైదులను రక్షించగలిగింది. కాగా నాగబాబు, పులి దేవాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం రామానగరానికి చెందిన మత్స్యకారుల సహాయంతో బాలుర మృతదేహాలను బయటకు తీశారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ రెహానా బేగం, కౌన్సిలర్లు, కొత్తూరు సర్పంచ్ ఐ. శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ రామ్మోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చిన్నారుల మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటగా, ఎన్టీఆర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అమ్మకు అక్షరమాల వేద్దామా వయోజనులకు అక్షరాస్యత పరీక్ష





**విజేత,కమలాపూర్** : కమలాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వయోజనాలైన మహిళలకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. నిరక్షరాస్యతను తరిమికొట్టే ఉద్దేశంతో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం (ఎన్ ఐ ఎల్ పి) చేపట్టింది. 15 ఏళ్ల పైబడిన నిరక్షరాశులకు అక్షరాస్యతను పెంపొందించడం కోసం స్వచ్ఛంద సేవకుల చే నడపబడే ప్రోగ్రాం ద్వారా పౌర భాగస్వామ్యం ప్రోత్సహిస్తూ సామాజ భాగస్వామ్యం ద్వారా అభ్యాసాన్ని ఒక సామాజిక ఉద్యమంగా ఎన్ ఐ ఎల్ పి బియు ఎల్ ఎల్ ఏ ఎస్ ఈ పథకంలో పనిచేస్తుంది. అందులో భాగంగా కానిపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం 10: గంటల నుండి సాయంత్రం రెండు గంటల వరకు వయోజనులకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిపిఎం పద్మప్రియ, ఏపిఎం లలితాదేవి, సీసీ సదాలక్ష్మి, గ్రామ సర్పంచ్ కోడిగుటి చేరాలు, ఉప సర్పంచ్ జనగాం శారిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి పి ఎం పద్మప్రియ మాట్లాడుతూ మహిళలకి విద్య చాలా అవసరం అని దానివల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అన్నారు. విద్య నేర్చుకోవడం ద్వారా సమాజంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు విద్య అవసరమని తెలిపారు. ఈ పరీక్షలో విజయం సాధించిన మహిళలకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ ఇస్తారని దానివలన మనకు చాలా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివో ఏలు మాదిరెడ్డి సంధ్యారాణి, పెండెం ఉమారాణి, వివో అధ్యక్షులు సన్నపు పద్మ కన్నబోయిన వనిత మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణం లోని ఎన్టీఆర్ సర్కిల్, 8వ వార్డు శేష మహల్ థియేటర్ ఎదురుగా, బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించి, సీనియర్ నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి సైకిళ్లను పంపిణీ చేశారు. ?అనంతరం పెంటపాడు మండలం బి. కొండెపాడులో వలవల బాబ్జి, తణుకు మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి కృష్ణారావు కలిసి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కిలపర్తి వెంకట్రావు, ఆకాశపు స్వామి, పద్మనాభుని మురళి, పాతూరు రాంప్రసాద్ చౌదరి, గంధం సతీష్, గారపాటి భాస్కరరావు, అచ్యుత సత్యనారాయణ, బొక్క శ్రీనివాస్, దాటి సుబ్బారావు, అల్లూరి పాపారావు, అల్లూరి రమేష్, వీరవల్లి గోపాలరావు, బొక్క కనకం, జుత్తిక శ్రీనివాస్, తానుకొండ సుదర్శన్, కట్ట దానయ్య, ములగాల సుబ్రహ్మణ్యం, పుట్టా రాంబాబు, పుట్టా రమేష్, పోతురాజు సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండరామస్వామి పల్లకి సేవలు.!!



**విజేత,శివంపేట** : శివంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. భక్తులతో రామ రామ అంటూ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. పల్లకి సేవలో భక్తులు మహిళా మణులు శ్రీరామునికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఏప్రిల్ రెండవ తేదీ గురువారం రోజున గరుడసేవ నిర్వహిస్తున్నట్లు వేద పండితులు గ్రామ పురోహితులు శాస్త్రుల వామన శర్మ మరియు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం ఆలయ పూజారి చందు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐజేయు 11వ ప్లీనరీలో జర్నలిస్ట్ ప్రముఖుల శుభాకాంక్షలు



**విజేత విజయవాడ** : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు 11వ ప్లీనరీ సమావేశాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, మరియు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివలను కలిసి పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం నియోజక వర్గం పెంటపాడు మండలం మౌంజీపాడులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు నెక్కలపూడి శ్రీరామమూర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని పెంచిన అన్న ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' పురస్కారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆలపాటి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి నెక్కలపూడి రాజు, పాతూరి శ్రీరామమూర్తి, నలమాటి శ్రీనివాస్, ఒలిమి ఏసు, తానేటి జయమ్మ, ఇంటి దానరాజు, ముమ్మారెడ్డి సత్తిపండు, ఆలపాటి వీర రాఘవులు, దనుకొండ సుబ్బారావు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భీమవరం టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెదేపాతోనే సంక్షేమం అభివృద్ధి..తోట సీతా రామలక్ష్మి...

**విజేత,భీమవరం :** భీమవరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం పట్టణం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ భవనము నందు 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ ఘనంగా వేడుక నిర్వహించారు. ముందుగా పట్టణంలోని వివిధ వార్డులలో నూతనంగా నిర్మించిన జండా స్తూపాలు ప్రారంభించి టిడిపి జెండా ఆవిష్కరించారు. సమావేశంలో ముందుగా టిడిపి జెండా ఆవిష్కరణ, మా తెలుగు తల్లి గీతాలాపన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అనంతరం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయము నుండి వర్చువల్ సమావేశం ద్వారా నారా చంద్రబాబు, లోకేష్ ప్రసంగాన్ని వీక్షించిన టిడిపి నాయకుల సభలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ 43 సంవత్సరాల క్రితం మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అండ అని కష్టపడ్డ కార్యకర్తల అందరికి పార్టీ గౌరవప్రదమైన పదవులను కేటాయిస్తుందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నెలకొల్పిన తెలుగుదేశంపార్టీ దేశ రాజకీయాలలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై రాష్ట్రం సర్వ వేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన తొమ్మిది నెలల్లో నెలలోనే అధికారంలోకి తీసుకువచ్చి తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో





టిడిపి స్థాపించిన అన్న ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలను పరిచయం చేశారని ముఖ్యంగా బీసీలకు రాజకీయ పదవులను కేటాయించి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మేరగాని నారాయణమ్మ మాట్లాడుతూ కూడు గూడా గుడ్డ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీలో ఉన్నందుకు మనందరికీ గర్వకారణం అన్నారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులకు, వివిధ విభాగాల్లో ప్రతిభా కనబరిచిన నాయకులకు సాల్వాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సన్మానం గ్రహీతలు టిడిపి నాయకులు ఇందుకూరి రామలింగరాజు, బర్రె నెహ్రూ, వీరవల్లి చంద్రశేఖర్, నాగిడి ముత్యాలరావు, కౌరు పృధ్వీశంకర్, బొడ్డు మోహన్, సయ్యద్ నసీమా బేగం, మరపట్ల శ్యాంబాబు గాదిరాజు నారాయణరాజు, గంటా త్రిమూర్తులు, పామర్తి వెంకటరామయ్య, నాగిడి తాతాజీ, ఎండి షబీనా, ఉప్పులూరి చంద్రశేఖర్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు కొల్లెపర శ్రీనివాస్, కొయ్యలగడ్డ గణపతి, మద్దుల రాము, ప్రధాన కార్యదర్శులు వీరవల్లి శ్రీనివాస్, కోళ్ల సీతారాం, చెల్లబోయిన గోవింద్, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు మాజీ ప్రజాప్రతినిధులను ముఖ్య నాయకులను సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా భీమవరం పట్టణంలో నిర్మించిన నూతన జండా స్థూపాలపై 31 వ వార్డులో పామర్తి వెంకటరామయ్య, 21వ వార్డులో ఎద్దు యేసుపాదం, 28 వ వార్డులో మైలబత్తుల ఐజాక్ బాబు, 27వ వార్డులో విజ్జురోతు రాఘవులు, 4 వార్డులో జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, 7వ వార్డులో గూడూరి రామకృష్ణ టిడిపి జెండాలను ఆవిష్కరించారు. మునిసిపల్ ఆఫీస్ దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగని రమేష్ ఆధ్వర్యంలో వికలాంగులకు నిత్యవసర సరుకులను నాయకులచే పంపిణీ చేశారు. నరసయ్య అగ్రహారం కార్యక్రమంలో మావుళ్ళమ్మ దేవాలయ ధర్మకర్త ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ టిడిపి నాయకులు గునుపూటి తిరుపాల్ ఎండి నౌషాద్ నేదునూరి గంగాధర్ తిలక్ చెరుకు తిరుపతి రావు ఎండి ఫిరోజ్ ఎండి షాభు తదిత నాయకులు పాల్గొన్నారు.

# భీమవరంలో తొలి 'డ్రోన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' నేడే ప్రారంభం...

### అగ్రికల్చర్, ఆక్వా, రక్షణ రంగాల్లో విప్లవాత్మక మార్పులు....

### కర్నూలులో 25 ఎకరాల్లో డ్రోన్ తయారీ కేంద్రం:

### జె.డి.కె ఇంటర్నేషనల్ ఎండి ముదు నూరి కిరణ్...

**విజేత,భీమవరం :** సాంకేతిక ప్రపంచంలో దూసుకు పోతున్న డ్రోన్ టెక్నాలజీని సామాన్యులకు, రైతులకు చేరువ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో తొలిసారిగా 'డ్రోన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు కానుంది. జె.డి.కె ఇంటర్నేషనల్ కంపెనీ నేతృత్వంలో సోమవారం ఉండి రోడ్డులో జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఈ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముదునూరి కిరణ్ వెల్లడించారు.?ఆదివారం స్థానిక యూత్ క్లబ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతులతో కర్నూలు జిల్లాలో 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక డ్రోన్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతు న్నామని ఆయన తెలిపారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా విద్య, వ్యవ సాయ, యుద్ధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.30 లీటర్ల బరువును మోయగలిగే సామర్థ్యం ఉన్న డ్రోన్లను ఆక్వా మరియు వ్యవసాయ రైతులకు అందుబాటులోకి తెస్తున్నాం అని..ఇది సాగు ఖర్చును తగ్గించి, పనిముట్లను సులభతరం చేస్తుందన్నారు.పోలీస్ డిపార్ట్ మెంట్ కోసం సర్వేలు నిర్వహిం చేందుకు, ప్రజా రక్షణ కోసం ప్రత్యేక డ్రోన్లను రూపొందించాము అన్నారు.విక్రయించిన డ్రోన్లకు ఒక సంవత్సరం వారంటీతో పాటు, అన్ని రకాల విడిభాగాలను తమ వద్దే అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు.భీమవరం పరిసర ప్రాంతాల్లోని టెక్నికల్ విద్యార్థులకు ఈ రంగం పెద్దపీట వేయనుంది. ఇప్పటికే ఎస్.ఆర్.కె.ఆర్ వంటి ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి, ఆకర్షణీయమైన జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించామని కిరణ్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేడు అనగా సోమవారం సాయంత్రం బీమవరం లో డ్రోన్ ఎక్స్పిరియన్స్ సెంటర్ ఓపెనింగ్ చేస్తున్నాం అని కేంద్ర మంత్రి




కింజరపు రామ్మోహన్ నాయుడు, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు, కొల్లి రవీంద్ర, వంగళపూడి అనిత, డిప్యూటీ స్పీకర్ త్రిబుల్ ఆర్తో పాటుగా స్థానిక ప్రజాప్రతినిధులు చేతులమీదుగా ప్రారంభం అవుతుంది అన్నారు

# జిల్లాలో మార్చి 30న అట్టహాసంగా టిడ్కో, పీఎంఏవై ఎన్టీఆర్ గృహాల పంపిణీ...

### లబ్ధిదారులకు 5,056 టిడ్కో గృహాలు, 536 పీఎంఏవై ఎన్టీఆర్ గృహాల అప్పగింత...

### అన్ని నియోజకవర్గాల్లో పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలు...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..

**విజేత,భీమవరం :** జిల్లాలో నిర్మాణాలు పూర్తిచేసుకున్న గృహాలను లబ్ధిదారులకు మార్చి 30న పండుగ వాతావరణంలో అందజేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మార్చి 30 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పేదలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం కీలక దశకు చేరుకుందని ఆమె పేర్కొన్నారు. టిడ్కో గృహాల కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు జిల్లాలో పూర్తిచేసిన మొత్తం 5,056 టిడ్కో గృహాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో అందజేయనున్నట్లు తెలిపారు.

**నియోజకవర్గాల వారీగా గృహాల వివరాలు ఇలా ఉన్నాయి:**

భీమవరం 1,920 గృహాలు
పాలకొల్లు 2,016 గృహాలు
తాడేపల్లిగూడెం 1,120 గృహాలు

అలాగే, పీఎంఏవై ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద జిల్లాలో పూర్తిచేసిన 536 గృహాలను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని



రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పోదూరు గ్రామంలో ప్రారంభించనున్నారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు, అధికారులు పాల్గొని సామూహిక గృహప్రవేశాలు నిర్వహించి గృహాలను లబ్ధిదారులకు అప్పగిస్తారు.

**నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలు:**

భీమవరం పట్టణం 7వ వార్డు లెప్రసీ కాలనీలో నిర్మించిన 6 గృహాలను స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా అప్పగింత.

పాలకొల్లు 22వ వార్డులో నిర్మించిన 11 గృహాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు సమక్షంలో పంపిణీ.

తాడేపల్లిగూడెం కుంచనపల్లి లేఔట్‌లో నిర్మించిన 159 గృహాలను ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అప్పగింత.

ఉండి మండలం యండగండి ప్రాంతంలో నిర్మించిన 33 గృహాలను ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు సమక్షంలో పంపిణీ.

పెనుమంట్ర మండలం భట్లమగతూరు వద్ద నిర్మించిన 9 గృహాలను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ద్వారా అందజేత.


మొగల్తూరు మండలం పాతపాడులో నిర్మించిన 59 గృహాలను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా పంపిణీ.

తణుకు మండలం అజ్జరం పుంత లేఔట్‌లో నిర్మించిన 259 గృహాలను ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ సమక్షంలో అప్పగింత.

టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాలు భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం గృహ సముదాయాల్లో నిర్వహించబడతాయి.

ప్రతి కేంద్రంలో పూజా కార్యక్రమాలు, సామూహిక గృహప్రవేశాలు, లబ్ధిదారులకు గృహాల తాళాలు అందజేయడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులు తప్పనిసరిగా కార్యక్రమాల్లో పాల్గొని తమ గృహాలను స్వీకరించాలని కలెక్టర్ కోరారు. "సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఒక కలల సౌధం అన్నారు. ఆ కల నెరవేర్చే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీరు, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు

# అతడు ఉరిని జయించాడు




తెలంగాణ పోరాటాల గడ్డ. నాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ఆ తర్వాత భూస్వాములపై జరిగిన శ్రామిక, రైతు పోరాటాలు చరిత్రలో నిలిచాయి. స్వతంత్ర భారతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అందరూ చూశారు. ఈ పోరాటాల సమయంలో తెలుగు సాహిత్యం, ముఖ్యంగా తెలంగాణ సాహిత్యం తన ప్రత్యేక పాత్రను పోషించింది. దీన్ని ఎవరూ తిరస్కరించలేరు. స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన పోరా టం ఎవరూ మరిచిపోలేరు. ఈ పోరాటాలన్నింటికీ సాహిత్యమే నేపథ్యంలా నిలిచింది. అలాంటి తెలంగాణ గడ్డ మీద ఓ దళిత బహుజనుడి పోరాట గాథ ముందుగా హిందీలో 'ఫాన్సీ' (ఒక బహుజనుడి ఆత్మకథ-1918)గా వచ్చింది. తర్వాత డాక్టర్ కారం శంకర్ చేసిన తెలుగు అనువాదం 'ఉరికంబం నీడలో' కొద్దిరోజుల కిందట ఆవిష్కరించబడింది. ఈ పుస్తకం చాకలి కులానికి చెందిన కె.రాజన్న ఆత్మకథ. ఆదిలాబాద్ జిల్లాలోని ఒక కుగ్రామంలో భూస్వాములు దమనకాండ సాగించడం, మహిళలపై అత్యాచారాలు ఆయన జీవితానికి నేపథ్యంగా ఉన్నాయి. దౌర్జన్యాన్ని సహించలేని రాజ న్న తప్పనిసరి పరిస్థితుల్లో కత్తి పట్టాల్సి వచ్చింది. ఆత్మరక్షణ ప్రయత్నంలో ఒక ప్రాణం బలైంది. తర్వాత కోర్టులు, ఉరికంబాలు, యావజ్జీవితాలూ, క్షమాభిక్షతో విడుదల కావడాలూ ఇదీ క్రమానుగతమైన ఘటనల పరంపర. రాజన్న జీవితం నిప్పుల కొలిమిలో కాకలు దీరింది. చాకిరేవుకు వెళ్తున్న సమయంలో తన భార్యతో భూస్వామి అసభ్యంగా ప్రవర్తిస్తాడు. విషయం తెలుసుకున్న రాజన్న దొరను నిలదీస్తాడు. ఇది దొరకు కోపం తెప్పిస్తుంది. రాజన్నపై దాడి చేయాలని నిర్ణయించుకుంటాడు. దొర రాజన్నపై దాడి చేస్తాడు. కానీ, ఆ దాడిలో రాజన్నకు బదులు దొర చనిపోతాడు. ఊరి ప్రజలంతా మొదట రాజన్న చనిపోయాడనుకుంటారు. అంతేకాదు, మొదట ఆ శవంపై పడి రాజన్న భార్య ఏడుస్తుంది కూడా. దీపం వెలుతురులో చూస్తే చచ్చిపడి ఉన్నది దొర అని తెలుస్తుంది. ఆ తర్వాత పోలీసులు, న్యాయస్థానాలూ, జైళ్లూ రాజన్నను చుట్టుముట్టాయి. 'ఇతడు ఒక ప్రమాదకరమైన వ్యక్తి. ఇతడు జీవించి ఉండటం ఈ సమాజానికి సురక్షితం కాదు. అందువల్ల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 ప్రకారం ఇతడిని చనిపోయేంతవరకు ఉరితీయాలి' (పేజీ 31) అని జడ్జి తీర్పు చెప్పాడు. ముషీరాబాద్ జైల్లో ఉన్నప్పుడు రాజన్న తండ్రి కొడుకుని ఉరి తీశారనుకొని గుండు గీసుకొని పిండ ప్రదానం చేశాడు. ఉరి తీయటానికి ముందే పెళ్లి చేసుకుంటానని భార్య అంటే రాజన్న ఒప్పుకొన్నాడు. దాంతో ఆమె వేరే పెళ్లి చేసుకుంది. రాజన్న ఉరిశిక్షను హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షగా మార్చింది. ముషీరాబాద్ నుంచి రాజన్న చంచల్‌గూడ జైలుకు మారాడు. అక్కడే చదువు మీద ధ్యాస పెట్టాడు. అంతకుముందు 6వ తరగతి వరకు చదువుకున్న రాజన్న జైల్లో విద్యాభ్యాసం కొనసాగించాడు. 1990లో ఎన్టీఆర్ ప్రభుత్వం రాజన్నకు క్షమాభిక్ష ప్రసాదించింది. విడుదలైన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి ఓ ప్రముఖ హిందీ పత్రికలో చేరాడు. మళ్లీ పెండ్లి చేసుకున్నాడు. పిల్లలను చదివించాడు. పెంచి పెద్ద చేశాడు. ఇప్పటికీ రచనా వ్యాసంగం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇదీ క్లుప్తంగా రాజన్న జీవితం. దీన్ని తనకు బాగా అలవాటైన హిందీలో 'ఫాన్సీ' పేరుతో రాశాడు. రాజన్న జీవితం ఆద్యంతం స్ఫూర్తిమంతమైన పోరాటాల మయం. 144 పేజీల పుస్తకంలో 16 ఫొటోలున్నాయి. దీన్ని ఎమెస్కో వారు ప్రచురించారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, నిఖిలేశ్వర్, అల్లం రాజయ్య, యాటకర్ల మల్లేశ్, అనువాదకులు కారం శంకర్ ముందుమాటలు, పుస్తక రచయిత సందేశాలు అందరినీ ఆలోచింపజేస్తాయి. ఒక్క మాటల్లో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ చదవాలసిన పుస్తకం.

# మయూరి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ భీమవరం వారిచే అద్భుతమైన నృత్య ప్రదర్శన...



**విజేత,భీమవరం :** శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా వీరవాసరం పంటకాలువ వద్ద శ్రీ రామభక్త ఆంజనేయ దేవస్థానం ఆధ్వర్యంలో మయూరి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, భీమవరం వారిచే అద్భుతమైన నృత్య ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ కూచిపూడి నృత్య భంగిమలు, సంగీతం, భావప్రకటనల సమన్వయం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులలో ఆధ్యాత్మికతతో నిండింది. స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ వారు కళాకారులను అభినందిస్తూ సన్మానం చేసి, వారి సేవలను కొనియాడారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మన సంప్రదాయాలను, భక్తి భావాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉపన్యాస తోరణం సమాజ దర్పణం



దేవులపల్లి రామానుజరావు ఓ విలక్షణ సాహితీ స్రష్ట. అనేక ఉన్నత పదవులను అలంకరించినా భేషజాలు లేని నిరాడంబర వ్యక్తిత్వం. సారస్వత పరిషత్తును శ్వాసగా చేసుకొని జీవించిన సారస్వత మూర్తి. రామానుజరావు అనేక పుస్తకాలు రాశారు. వాటిలో 'పచ్చ తోరణం', 'నవనీతము', 'నా సాహిత్యోపన్యాసాలు', 'ఉపన్యాస తోరణం' పేరెన్నిక గన్నవి. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామానుజరావు మంచి వక్త గూడా.1979, 80, 81 సంవత్సరాలలో కొన్ని సాహిత్య సభల్లోనూ, ఆకాశవాణిలోనూ వివిధ సంస్థల తరపున బొంబాయి, నెల్లూరు, విశాఖపట్టణం, కరీంనగర్, హైదరాబాద్ మున్నగు పట్టణాలలో వారు చేసిన ప్రసంగాల సమాహారమే 'ఉపన్యాస తోరణం' అనే పుస్తకం. ఈ పుస్తకంలో 'భారత స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన, 'స్వర్గీయ చలం', 'నేను గుర్తించిన తిక్కన', 'నేను దర్శించిన పోతన', 'తెలుగులో తొలి సమాజ కవులు', 'అఖిల భారత తెలుగు రచయితల (ఏడవ) మహాసభలు', 'తెలుగులో వెలువడిన స్వీయ చరిత్రలు', 'ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమము-కొన్ని జ్ఞాపకాలు' అనే ప్రసంగ పాఠాలు పొందుపరచబడి ఉన్నాయి. తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేసిన తెలుగు పత్రికలకు, పత్రికా రచనకు వందేండ్ల పైబడిన చరిత్ర ఉంది. సమాజ, దేశ పురోగతిలో అవి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన గూర్చి బొంబాయిలో స్వర్గీయ దేశోద్ధారక, కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక సభలో 'తెలుగు పత్రికా రచన- దాని వికాసము' అనే అంశంపై మాట్లాడుతూ, తెలుగుదేశాన్ని మేలుకొల్పిన మహనీయులలో వీరేశలింగం ప్రక్కన నిలిచే వ్యక్తి నాగేశ్వరరావు అంటారు రామానుజరావు. సంపాదించినదంతా ప్రజోపయోగ కార్యక్రమాలకు వెచ్చించి, గాంధీ చేత 'విశ్వదాత' అని పేరొందినవాడు. తెలుగు భాషా సంస్కృతులకు ఆ రోజులలో వెన్నెముకగా ఉండి, భాషా సేవ చేసిన మహనీయుడు. అయితే, దేశంలోని అన్ని భాషల్లో వలె తెలుగులో కూడా పత్రికలను స్థాపించి నిర్వహించిన ఘనత క్రైస్తవ మిషనరీలదేనంటారు రామానుజరావు. అందుకేనేమో తెలుగులో అచ్చయిన మొట్టమొదటి పుస్తకం 'బైబిల్'. అయితే పత్రికల ద్వారా ఉత్తేజితులై ప్రజలలో జాతీయ భావాలు, స్వాతంత్ర్య కాంక్షలూ వ్యాప్తి చెందుతాయన్న భయంతో వలస ప్రభుత్వం పత్రికలను నిరుత్సాహపరిచి నీరుగార్చిందంటారు రామానుజరావు. 1902లో క్రిష్ణా డిస్ట్రిక్ట్ అసోసియేషన్ పక్షాన మచిలీపట్నంలో ప్రారంభమైన 'కృష్ణా' పత్రికతో తెలుగు పత్రికారంగంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయం ప్రారంభమైంది. దాసు నారాయణరావు అనే మిత్రునితో కలిసి న్యాయవాది అయిన దేశభక్త కొండా వెంకటప్పయ్య ఈ పత్రిక సంపాదకులు. ఈ పత్రిక వందేమాతరం ఉద్యమాన్ని బలపర్చడమే కాకుండా, రైతుల హక్కుల కోసం పోరాడటం, ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడం వంటి చర్యలతో ప్రజాభిమానం చూరగొన్నది. తదనంతరం గొప్ప విద్వాంసుడు, సాహిత్య విమర్శకుడు కళోపాసకుడు అయిన ముట్నూరు కృష్ణారావు సంపాదకత్వంలో ఈ పత్రిక వెలువరించిన స్వాతంత్ర్య భావాలు ప్రజలను ఉత్తేజపరిచినవంటారు. ఎందరో దేశ నాయకులను సృజిస్తూ వెలువడిన ఈ పత్రిక అనతికాలంలోనే యువకులకు, రచయితలకు, కళోపాసకులకు నూతనోత్సాహాన్నిచ్చింది. ఇకపోతే, నిజాం నిరంకుశ పదఘట్టనల కింద నలిగిపోతున్న తెలంగాణ ప్రాంతంలో 1920లో రెండు పత్రికలు వెలువడ్డాయి. ఒకటి వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామం నుంచి వెలువడిన 'తెనుగు' పత్రిక, రెండవది నల్లగొండ నుంచి వెలువడిన 'నీలగిరి' పత్రిక. 'తెనుగు' పత్రిక సంపాదకులు ఒద్దిరాజు సీతారామ చంద్రరావు, ఒద్దిరాజు రాఘవ రంగారావు సోదరులు. వీరిద్దరూ తమ బహుముఖ ప్రతిభతో, సంస్కృతాంధ్ర భాషలలోనే గాక, ఉర్దూ, ఇంగ్లీష్, పార్సీ భాషలలో ఆరితేరి ఇంకా ఆయుర్వేద, యునాని వైద్యంలోనూ, సాంకేతిక పరిజ్ఞానంలోనూ తమ ప్రావీణ్యం కనబరిచిన ప్రజ్ఞావంతులం. ఎన్నో ఒడిదుడుకులనెదుర్కొని, జాతీయ భావాలతో, సాహిత్యాభిలాషతో, స్వతంత్ర కాంక్షతో, దేశభక్తితో వీరు వెలువరించిన 'తెనుగు' పత్రికకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందంటారు. 'నీలగిరి' పత్రికకు షబ్నవీస్ నరసింహారావు సంపాదకులు. తెలంగాణను జాగృతం చేయడానికి వెలువడిన మొట్టమొదటి పత్రికలు ఈ రెండు కాగా, తదుపరి హైదరాబాద్ నుంచి సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ' పత్రిక విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఆ తర్వాత తెలంగాణలో సుజాత, దీనబంధు, దక్కన్ కేసరి, తెలుగు తల్లి, విభూతి, దివ్యవాణి, తరుణ వంటి అనేక పత్రికలు వెలువడ్డాయని చెప్తూ, 'తెలుగుతల్లి' పత్రికకు రాచమళ్ళ సరస్వతీదేవి అనే విదుషీమణి, దేశభక్తురాలు సంపాదకులుగా పనిచేశారని చెప్పినప్పుడు అప్పటి సామాజిక స్థితిలో స్త్రీలు కూడా ఈ పవిత్ర యజ్ఞంలో పాలు పంచుకున్నారని తెలిసి మనసు గర్వంతో ఉప్పొంగుతుంది. ఇంకా 'భాగ్యనగర్' అనే వారపత్రిక, 'తెలంగాణ', 'మీజాన్' అనే దినపత్రికలు మాత్రమే గాక, 'శోభ' అనే సాహిత్య మాసపత్రిక తెలంగాణ ప్రాంత విద్య, వైజ్ఞానిక భాషా వికాసానికి తమ వంతు పాత్ర పోషించాయని రామానుజరావు మాటల ద్వారా తెలుస్తున్నది. చలం మరణించిన సందర్భంలో ఆకాశవాణి హైదరాబాద్ నుంచి చేసిన ప్రసంగంలో, చలం గురించి రామానుజరావు మాట్లాడిన మాటలు చలాన్ని ఓ గొప్ప సాహితీవేత్తగా చూపడమే కాక చలం ఆదర్శ, విప్లవ, ఆలోచనా పంథాను సమర్థించడం ఇక్కడ గమనార్హం. ముఖ్యంగా, స్త్రీ పక్షపాతి అయిన చలం 'మానవ సమాజంలో స్త్రీలు భాగమే అంటూ, స్త్రీకి మనసుందిబీ స్త్రీకి మేధ ఉందిబీ స్త్రీకి కోరికలున్నాయి, వాటిని పురుష సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంద'ం టూ తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన చలంను గూర్చి సానుకూల దృక్పథంతో మాట్లాడిన రామానుజరావు మానవీయ కోణం ఈ ప్రసంగంలో సుస్పష్టం. అందుకే చలం సాహిత్యంలో రస సృష్టితో పాటు తాత్వికమైన హేతువాద దృష్టి గోచరిస్తుందని చలం సాహిత్య స్వరూపాన్ని పేర్కొన్న విమర్శకులతో ఏకీభవిస్తారు రామానుజరావు. నెల్లూరులో తిక్కన తిరునాళ్లలో పాల్గొన్నప్పుడు 'నేను గుర్తించిన తిక్కన' అన్న అంశంపై ప్రసంగిస్తూ తిక్కన తమ స్వస్థలం వరంగల్‌కు వచ్చిన సందర్భాన్ని స్మరించుకుంటూ చాలా సంవత్సరాల క్రితం తాను కవిత్వం రాసే రోజుల్లో రాసుకున్న మాటలను..

**'తిక్కనా మాత్యుండు తెలుగు దేశపు రాజు**
**కలసి మాటాడిన కొలువిదేమో'**
**'అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెరజాణ**
**పఠియించెనిచటనే భారతంబు'**

అని ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తుచేసుకుంటారు రామానుజరావు. నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన మనుమసిద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్న తిక్కన సోమయాజి ఆయనకు ఆంతరంగికుడు, ఆప్తుడు కూడా. తిక్కన తన 'నిర్వచనోత్తర రామాయణం'ను మనుమసిద్ధికి అంకితమిచ్చాడు. అప్పటికే కాకతీయ రాజులు దాదాపుగా తెలుగు దేశాన్నంతా తమ అధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యంగా, కాకతీయ ప్రభువు గణపతి దేవుని పరిపాలన తెలుగు వారిలో జాతీయాభిమానాన్ని పాదుకొల్పింది. ఆయన రాజధాని 'ఏకశిలా నగరం'గా ప్రసిద్ధి పొందింది. ఈ పరిస్థితులలో తిక్కన బయ్యనలు దండయాత్ర గావించి తిరిగి మనుమసిద్ధికి పట్టంగట్టారు. మనుమసిద్ధి రాజ్యాన్ని తిరిగి అతనికి ఇప్పించడానికి సహాయం అర్థిస్తూ తిక్కన సోమయాజి గణపతిదేవుని వద్దకు ఓరుగల్లు వచ్చాడట. ఓరుగల్లులో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించినట్లు 'సిద్ధేశ్వర చరిత్ర' ద్వారా తెలుస్తుంది. తన జ్ఞాన సంపదతో, వాగ్ధాటితో ఓరుగల్లులో బౌద్ధ పండితులతో చర్చలు గావించి వారిని ఓడించి గణపతి దేవుని ప్రశంసలు పొంది ఆయన సహాయంతో తిరిగి నెల్లూరుకు వచ్చి మనుమసిద్ధిని పట్టాభిషిక్తుని గావిస్తాడట తిక్కన సోమయాజి. ఇదిలా ఉంటే, వేంగీ దేశమును పాలించిన రాజ రాజనరేంద్రుని ఆస్థాన కవి నన్నయ, రాజు ప్రేరణ చేత భారత రచన ప్రారంభించాడు. అయితే సుమారు రెండున్నర పర్వాలు రాసి ఆయన మరణించాడు. తర్వాత ఈ భారతాన్ని రచించడానికి ఎవ్వరూ ముందుకురాలేదు. ఈ బాధ్యతను తిక్కనా మాత్యుడు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసి సారస్వత ప్రపంచంలో కవిరాజుగా నిలిచాడని రామానుజరావు వివరిస్తారు. ఇంతటి మహత్తర కార్యాన్ని నిర్వహించిన తిక్కన తనను గూర్చి ఎంత వినయపూర్వకంగా చెప్పుకున్నప్పటికీ ఆనాటి సమాజంలో ఆయనకు లభించిన గౌరవం అపూర్వం అని అభిప్రాయపడుతారు ఉపన్యాసకులు. (ఇంకా ఉంది..)

# ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం
# టెక్ కంపెనీల్లో విదేశీయులను తగ్గించే ప్లాన్!




హెచ్-1బీ వీసా అంటే లక్షలాది మంది భారతీయులకు అమెరికన్ కల. కానీ ఆ కలను నిజం చేసుకున్న వారికి ఇప్పుడు కొత్త సవాల్ వచ్చిపడింది. అమెరికన్ల కంటే తక్కువ వేతనానికి పని చేస్తున్నారంటూ హెచ్-1బీ వీసాదారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకున్న ట్రంప్ సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. హెచ్-1బీ వీసా అంటే లక్షలాది మంది భారతీయులకు అమెరికన్ కల. కానీ ఆ కలను నిజం చేసుకున్న వారికి ఇప్పుడు కొత్త సవాల్ వచ్చిపడింది. అమెరికన్ల కంటే తక్కువ వేతనానికి పని చేస్తున్నారంటూ హెచ్-1బీ వీసాదారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకున్న ట్రంప్ సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఈ కొత్త రూల్స్ అమలులోకి వస్తే విదేశీ ఉద్యోగులకు వచ్చే ప్రమాదం ఏంటి..? ఐటీ సంస్థల్లో విదేశీ ఉద్యోగులను తగ్గించి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా అమెరికా మరో నిర్ణయం తీసుకోనుంది. ఇందులో భాగంగానే హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపునకు సంబంధించి కార్మిక శాఖ కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే హెచ్-1బీ వీసాదారుల కనీస వార్షిక వేతనం 14వేల డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. అమెరికన్లతో పోలిస్తే విదేశీ ఉద్యోగులకు వేతనం విషయంలో భారీ వ్యత్యాసం ఉంటోందని, దీనివల్ల చౌకగా లభించే ఉద్యోగులకే కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని సుదీర్ఘంగా ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్య అధికారులు కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చారు. ప్రస్తుతం అమెరికాలో స్థానిక ఉద్యోగులతో పోలిస్తే హెచ్-1బీ వీసాదారులు సగటున 10,191 డాలర్లు తక్కువగా వార్షిక వేతనం అందుకుంటున్నారు. ముఖ్యంగా కంప్యూటర్, ఐటీ రంగాల్లో ఈ వ్యత్యాసం మరింత ఎక్కువగా ఉంది. వాస్తవానికి ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ప్రతిభావంతుల కోసం హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చారు. కానీ, అందుకు భిన్నంగా కొన్ని కంపెనీలు ఈ వీసాను దుర్వినియోగం చేసి తక్కువ వేతనం తీసుకునే ఉద్యోగులను విదేశాల నుంచి నియమించుకుంటున్నాయనే ఆరోపణలున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో జారీ అయిన హెచ్-1బీల్లో 63శాతం ఎంట్రీ లెవల్ ఉద్యోగస్థులే ఉన్నట్లు కార్మికశాఖ గణాంకాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే వేతన పెంపు ప్రతిపాదనలు చేసినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడి సంతకం తర్వాత ఈ ప్రతిపాదనలు అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి. కార్మిక శాఖ ప్రతిపాదనల ప్రకారం నాలుగంచెల వేతన వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఎంట్రీ లెవల్ ఉద్యోగాలకు కనీస వేతనం 34శాతం, లెవల్ 2 వారికి 52శాతం, లెవల్ 3 ఉద్యోగులకు 70శాతం, లెవల్ 4 ఉద్యోగులకు 88శాతం మేర పెంచాలని అగ్రరాజ్యం భావిస్తోంది. ఈ ప్రతిపాదనలతో హెచ్-1బీ వీసాదారుల సగటు వార్షిక వేతనం 14వేల డాలర్ల మేర పెరిగే అవకాశం ఉంది. దీంతో విదేశీ ఉద్యోగులను నియమించే కంపెనీలు ఏటా 6.56 బిలియన్ డాలర్ల వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. ఎ-1దీ ఉద్యోగులు కీలకమైన నైపుణ్య లోపాలను భర్తీ చేస్తారని, మార్కెట్‌కు పోటీగా ఉండే వేతనాలను పొందుతారని వ్యాపార సంస్థలు వాదిస్తుండగా, ఔట్‌సోర్సింగ్, స్టాఫింగ్ సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని, మార్కెట్ ధరల కంటే తక్కువ వేతనాలకు ఎంట్రీ లెవెల్ లేదా మధ్య స్థాయి ఉద్యోగాలను భర్తీ చేస్తున్న సందర్భాలను విమర్శకులు ఎత్తి చూపుతున్నారు.

## దేశంలో గ్యాస్ బుకింగ్ నిబంధనలు మారాయని మీకు తెలుసా? ఇలా చేస్తే సిలిండర్ అందదు!




గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా.. పశ్చిమ ఆసియా, ఇరాన్‌లో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారతదేశంలోని వంటగదులపై పడవచ్చు. అయితే, దేశంలో వంటగ్యాస్ (ఎల్‌పిజి) కొరత లేకుండా, సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ కొత్త వ్యవస్థ కింద ఏ కుటుంబానికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా, గ్యాస్‌ను అనవసరంగా నిల్వ చేయడాన్ని నివారించేందుకు సిలిండర్ బుకింగ్ నిబంధనలను సమూలంగా మార్చారు. పశ్చిమ ఆసియా, ఇరాన్‌లో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారతదేశంలోని వంటగదులపై పడవచ్చు. అయితే, దేశంలో వంటగ్యాస్ (ఎల్‌పిజి) కొరత లేకుండా, సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ కొత్త వ్యవస్థ కింద ఏ కుటుంబానికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా, గ్యాస్‌ను అనవసరంగా నిల్వ చేయడాన్ని నివారించేందుకు సిలిండర్ బుకింగ్ నిబంధనలను సమూలంగా మార్చారు.

1 / 6

బుకింగ్ వ్యవధిలో కూడా ఒక ముఖ్యమైన మార్పు జరిగింది. దీని గురించి ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాలి. ఇంతకుముందు, రెండు సిలిండర్లను బుక్ చేసుకోవడానికి మధ్య 21 రోజుల వ్యవధి ఉండేది. దానిని ఇప్పుడు 25 రోజులకు పెంచారు. అంటే మీరు ఒకసారి ఒక సిలిండర్‌ను బుక్ చేసుకున్న తర్వాత రెండవ బుకింగ్ కోసం కనీసం 25 రోజులు వేచి ఉండాలి. గ్యాస్‌ను నిల్వ చేయడాన్ని నివారించడం, అవసరమైన కుటుంబాలకు సరఫరా సమానంగా అందేలా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

బుకింగ్ వ్యవధిలో కూడా ఒక ముఖ్యమైన మార్పు జరిగింది. దీని గురించి ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాలి. ఇంతకుముందు, రెండు సిలిండర్లను బుక్ చేసుకోవడానికి మధ్య 21 రోజుల వ్యవధి ఉండేది. దానిని ఇప్పుడు 25 రోజులకు పెంచారు. అంటే మీరు ఒకసారి ఒక సిలిండర్‌ను బుక్ చేసుకున్న తర్వాత రెండవ బుకింగ్ కోసం కనీసం 25 రోజులు వేచి ఉండాలి. గ్యాస్‌ను నిల్వ చేయడాన్ని నివారించడం, అవసరమైన కుటుంబాలకు సరఫరా సమానంగా అందేలా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

2 / 6

ఏ పరిస్థితులలోనైనా మీ వార్షిక కోటా అయిపోయి, అదనపు గ్యాస్ అవసరమైతే దాని కోసం 'హలో బీపీసీఎల్' మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. వినియోగదారులు సిలిండర్ అవసరానికి గల కచ్చితమైన కారణాన్ని ఉదాహరణకు ఇంట్లో పెళ్లి లేదా ఏదైనా పెద్ద సామాజిక కార్యక్రమం వంటివాటిని, యాప్‌లో తెలియజేయాల్సి ఉంటుంది. మీరు తెలియజేసిన కారణాలను ఏజెన్సీ ధృవీకరించిన తర్వాతే అదనపు సిలిండర్‌ను మంజూరు చేస్తుంది.

ఏ పరిస్థితులలోనైనా మీ వార్షిక కోటా అయిపోయి, అదనపు గ్యాస్ అవసరమైతే దాని కోసం 'హలో బీపీసీఎల్' మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. వినియోగదారులు సిలిండర్ అవసరానికి గల కచ్చితమైన కారణాన్ని ఉదాహరణకు ఇంట్లో పెళ్లి లేదా ఏదైనా పెద్ద సామాజిక కార్యక్రమం వంటివాటిని, యాప్‌లో తెలియజేయాల్సి ఉంటుంది. మీరు తెలియజేసిన కారణాలను ఏజెన్సీ ధృవీకరించిన తర్వాతే అదనపు సిలిండర్‌ను మంజూరు చేస్తుంది.

3 / 6

భద్రత, కచ్చితమైన డెలివరీ కోసం, ౫ూ వ్యవస్థను కూడా తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ మీ ఇంటికి సిలిండర్‌ను తీసుకువచ్చినప్పుడు, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక ణూజ కోడ్ (౫ూ) అందుతుంది. ఈ కోడ్‌ను డెలివరీ చేసే వ్యక్తికి ఇచ్చిన తర్వాత మాత్రమే సిస్టమ్‌లో మీ డెలివరీ నిర్ధారణ అవుతుంది. దీనివల్ల సిలిండర్ దొంగతనం లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అవకతవకలు శాశ్వతంగా అరికట్టవచ్చు. వినియోగదారులు మోసపోకుండా ఉంటారు.

భద్రత, కచ్చితమైన డెలివరీ కోసం, ౫ూ వ్యవస్థను కూడా తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ మీ ఇంటికి సిలిండర్‌ను తీసుకువచ్చినప్పుడు, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక ణూజ కోడ్ (౫ూ) అందుతుంది. ఈ కోడ్‌ను డెలివరీ చేసే వ్యక్తికి ఇచ్చిన తర్వాత మాత్రమే సిస్టమ్‌లో మీ డెలివరీ నిర్ధారణ అవుతుంది. దీనివల్ల సిలిండర్ దొంగతనం లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అవకతవకలు శాశ్వతంగా అరికట్టవచ్చు. వినియోగదారులు మోసపోకుండా ఉంటారు.

4 / 6

ఇప్పటి నుండి గ్యాస్ బుకింగ్‌లు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి మాత్రమే చేయండి. ఇతర నంబర్ల నుండి చేసిన బుకింగ్‌లు అంగీకరించరు. అంతేకాకుండా, వినియోగదారులందరూ ఇ-కెవైసి (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయకపోయినా లేదా ఇ-కెవైసి పెండింగ్‌లో ఉన్నా, మీ సబ్సిడీ నిలిపివేయవచ్చు లేదా భవిష్యత్తులో బుకింగ్ చేసుకోవడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. అందువల్ల వీలైనంత త్వరగా మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవడం మంచిది.

ఇప్పటి నుండి గ్యాస్ బుకింగ్‌లు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి మాత్రమే చేయండి. ఇతర నంబర్ల నుండి చేసిన బుకింగ్‌లు అంగీకరించరు. అంతేకాకుండా, వినియోగదారులందరూ ఇ-కెవైసి (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయకపోయినా లేదా ఇ-కెవైసి పెండింగ్‌లో ఉన్నా, మీ సబ్సిడీ నిలిపివేయవచ్చు లేదా భవిష్యత్తులో బుకింగ్ చేసుకోవడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. అందువల్ల వీలైనంత త్వరగా మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవడం మంచిది.

5 / 6

అందువల్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు వినియోగదారులు ఆందోళన చెందకుండా ఈ నిబంధనలను పాటించాలి. మీకు ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే, మీరు అధికారిక యాప్ లేదా గ్యాస్ ఏజెన్సీ హెల్ప్‌లైన్ నుండి తక్షణ సహాయం పొందవచ్చు. అందువల్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు వినియోగదారులు ఆందోళన చెందకుండా ఈ నిబంధనలను పాటించాలి. మీకు ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే, మీరు అధికారిక యాప్ లేదా గ్యాస్ ఏజెన్సీ హెల్ప్‌లైన్ నుండి తక్షణ సహాయం పొందవచ్చు.

# విమానయానానికి వార్ సెగ
# ఈ సమ్మర్‌లో 10% తగ్గనున్న సర్వీసులు




భారతీయ విమానయాన రంగంపై పశ్చిమాసియా సంక్షోభం ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో ఇప్పటికే గల్ఫ్ దేశాలకు దేశీయ విమానయాన సంస్థలు 72 శాతం సర్వీసులను తగ్గించేశాయి. దాదాపు నెల రోజుల క్రితం ఫిబ్రవరి 28న వార్ మొదలవగా.. అప్పట్నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు విమానాలు నడుపుతున్న భారతీయ సంస్థలు ప్రతి నాల్గింటిలో సుమారు మూడింటిని రద్దు చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి సమ్మర్ లోనూ విమానాల సంఖ్యను తగ్గించేయనున్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు దేశీయంగా వారానికి 23,049 విమానాలే నడువనున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో నడిచినవి 25,610గా ఉన్నాయి. దీంతో ఈ ఏడాది 10 శాతం (2,561 విమానాలు) రద్దీ తగ్గనున్నది. ఈ మేరకు డీజీసీఏకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

### ఎందుకీ పరిస్థితి?

ఈ ఏడాది మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితి అధికంగా ఉన్నదని విమానయాన సంస్థల వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల నడుమ ఈసారి దుబాయ్ తదితర గల్ఫ్ ప్రాంతాలకు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. అలాగే అమెరికా-ఇజ్రాయెల్ దేశాలకు మద్దతుగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్నది. దీంతో అక్కడ ముడి చమురు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తుండగా.. విమానాల నిర్వహణ వ్యయం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఫలితంగా టిక్కెట్ రేట్లను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ కూడా చాలామంది సమ్మర్ టూర్లను ప్రభావితం చేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ ఉద్యోగులు చెప్తున్నారు. ఇందుకు తగ్గట్టే విమాన సర్వీసుల సంఖ్యనూ తగ్గించేందుకు విమానయాన కంపెనీలు నిర్ణయించాయి. వచ్చే నెల ఏప్రిల్ నుంచి రోజూ దాదాపు 2వేల విమానాలను నడుపాలని ఇండిగో భావించింది. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దృష్ట్యా పునరాలోచనలో పడింది. పెరుగుతున్న ఇంధన ధరలు, పడిపోతున్న రూపాయి మారకం విలువ కూడా విమానయాన రంగంపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

### ఎయిర్‌లైన్స్‌కు ట్రిపుల్ షాక్

పశ్చిమాసియా సంక్షోభంతో ఎయిర్‌లైన్స్‌కు మూడు రకాలుగా నష్టం వాటిల్లుతున్నది. ఒకటి పెరుగుతున్న ఇంధన ధరలైతే, మరొకటి యుద్ధం కారణంగా ఆయా దేశాలు తమ గగనతలాలను మూసివేయడం, ఇంకొకటి రూపాయి నష్టాలు. పెరిగిన ఇంధన ధరలతో ప్రయాణికులు చార్జీల భారం మోపాల్సి వస్తుండటంతో వ్యాపారం దెబ్బతింటున్నది. అలాగే వివిధ దేశాల్లో గగనతల ఆంక్షలతో ఆయా మార్గాల్లో గమ్యస్థానాలను చేరాలంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తున్నది. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలకు పతనమవుతుండటం కూడా ఎయిర్‌లైన్స్‌కు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నది. ఎయిర్‌క్రాఫ్ట్ లీజులు, నిర్వహణ వ్యయం, విడిభాగాల కొనుగోలు, విదేశీ సిబ్బంది వేతనాల చెల్లింపులు వంటి డాలర్ ఆధారిత ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని ఎయిర్‌లైన్స్ లబోదిబోమంటున్నాయిప్పుడు.

### ఏప్రిల్ 1 నుంచి మొదలు..

పెరుగుతున్న చమురు ధరల ప్రభావం.. ఏప్రిల్ 1 నుంచి విమానయాన ఇంధన (ఏటీఎఫ్) ధరల సవరణల్లో కనిపించవచ్చని భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అంటున్నారు. ఆర్థికపరంగా ఈ సంక్షోభం పూర్తి ప్రభావం మున్ముందు ఉంటుందని ఉద్యోగులనుద్దేశిస్తూ ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ చేసిన వ్యాఖ్యలు.. కొలువుల్లో కోతల సందేహాలను రేకెత్తిస్తున్నాయి. మొత్తానికి గల్ఫ్ యుద్ధం దెబ్బకు మరిన్ని విమానాలు రద్దయ్యే వీలు లేకపోలేదన్న అభిప్రాయాలే ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతుండటం గమనార్హం. గత నెల ఫిబ్రవరి 28 నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన ప్రతి నాలుగు విమానాల్లో మూడింటిని రద్దు చేసిన భారతీయ విమానయాన సంస్థలు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్ కంపెనీలు దాదాపు 2,400 విమాన సర్వీసులను రద్దు చేసినట్టు అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. నెల రోజుల్లో షెడ్యూల్ ప్రకారం భారత్ నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు 3,300 వి మానాలు నడువాల్సి ఉన్నది. అంటే 72 శాతం క్యాన్సిల్ అయ్యాయన్నమాట. భారత్ నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణికుల్లో దాదాపు సగం మంది గల్ఫ్ దేశాలకే. గత ఏడాది ఒక్క యూఏఈకే 1.21 కోట్ల మంది భారత్ నుంచి వెళ్లారు. సౌదీ అరేబియాకు కూడా నిరుడు సుమారు 30 లక్షల మంది భారతీయులు వెళ్లారు. ఒమన్, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లకూ రద్దీ ఎక్కువే. దీంతో దేశీయ విమానయాన సంస్థల అదాయానికి ఈ యుద్ధం గండి కొట్టినట్టే అవుతున్నది.

దేశీయ విమానయాన రంగ దిగ్గజం ఇండిగో అంతర్జాతీయ ప్రయాణికుల వాటాలో 35-45 శాతం పశ్చిమాసియా దేశాలదే. ఎయిర్ ఇండియాలో ఇది 30-35 శాతంగా ఉన్నది.

మధ్య, చిన్నశ్రేణి విమానయాన సంస్థల విషయానికొస్తే.. స్పైస్‌జెట్ ఆదాయంలో దాదాపు 40 శాతం, ఆకాశ ఎయిర్‌కు సుమారు 80 శాతం విదేశీ ఆదాయం గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది.

ఈ సమ్మర్ షెడ్యూల్‌లో విమానాలు నడుపుతున్న సంస్థలివే

ఎయిర్ ఇండియా
ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్
ఇండిగో
ఆకాశ ఎయిర్
స్పైస్‌జెట్
అలయెన్స్ ఎయిర్
ఫ్లై91 శ్రీ స్టార్ ఎయిర్
ఇండియావన్ ఎయిర్

# బ్యాంకుల్లో గడబిడ

**దేశీయ ప్రైవేట్ బ్యాంకుల్లో ఏం జరుగుతున్నది?**
**పెద్దల రాజీనామాలు, లెక్కల్లో తేడాలు**
**డిపాజిటర్లు, మదుపర్లలో సడలుతున్న నమ్మకం**
**ఎన్‌పీఏలను మించి బోర్డ్ రూమ్ వార్‌తో సమస్యలు**




దేశీయ బ్యాంకింగ్ రంగంలో ప్రైవేట్ రంగ బ్యాంకులూ కీలకం. అయితే ఇటీవలికాలంలో ఆయా బ్యాంకుల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు.. డిపాజిటర్లు, మదుపర్లలో నమ్మకాన్ని సడలిస్తున్నాయి. మొండి బకాయిలను మించి బోర్డ్ రూమ్ వార్‌తో బ్యాంకర్లు సమస్యల్ని ఎదుర్కొంటున్నారు మరి. ఉన్నతస్థాయి అధికారుల రాజీనామాలు, లెక్కల్లో తేడాలను చూస్తే.. అసలు ఈ బ్యాంకుల్లో ఏం జరుగుతున్నది? అన్న సందేహాలు రాకమానవు. గత 3 నెలల్లో నిఫ్టీ బ్యాంక్ సూచీ ఓవరాల్‌గా దాదాపు 9.88 శాతం క్షీణించింది. ముఖ్యంగా దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ వాల్యూనే సుమారు 21 శాతం పడిపోవడం గమనార్హం. గడిచిన వారం రోజుల్లోనే ఇంచుమించు 7 శాతం నష్టాలు వాటిల్లాయి. బ్యాంకింగ్ రంగంలో బలహీనపడిన ఇన్వెస్టర్ సెంటిమెంట్‌కు ఇది నిదర్శనంగా నిలుస్తున్నది. సాధారణంగా బ్యాంకులకు అతిపెద్ద సమస్య మొండి బకాయిల (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) వంటి బ్యాలెన్స్ షీట్ రిస్కులే. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోల్చితే ప్రైవేట్ బ్యాంకులకు ఈ తలనొప్పి తక్కువే. కానీ అంతకుమించి ఇబ్బందుల్నే ఈ బ్యాంకులు ఎదుర్కొంటున్నాయనిపిస్తున్నది. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్, స్వతంత్ర డైరెక్టర్ అటాను చక్రవర్తి అనూహ్య రాజీనామా.. స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్ విలువను ఒక్కసారిగా కుప్పకూల్చింది. తన వ్యక్తిగత విలువలు, నైతికతకు విరుద్ధంగా బ్యాంక్ కార్యకలాపాలు సాగుతున్నాయంటూ తప్పుకోవడం.. బ్యాంక్‌లో పాలనాపరమైన సంక్షోభం అనుమానాలను రేకెత్తించింది. ఆ తర్వాత బ్యాంక్‌లోని మిగతా పెద్దలు వివరణ ఇచ్చినా.. మార్కెట్‌లో జరుగాల్సిన నష్టం మాత్రం జరిగిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దీనిపై స్పందిస్తూ ఆందోళన అక్కర్లేదన్నా.. మదుపర్లలో భయాలు వీడలేదు. ప్రైవేట్ బ్యాంకుల్లో గడబిడలు అలా ఉంటున్నాయి మరి.

### ఇదీ సంగతి..

ప్రైవేట్ రంగానికి చెందిన బడా బ్యాంకుల్లో చాలావాటిలో గత కొన్నేండ్ల నుంచి ఉన్నతస్థాయి పదవుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు వ్యాపార లేదా మేనేజ్‌మెంట్‌పరంగా వ్యూహాత్మక, నిర్మాణాత్మక కారణాలున్నాయి. అలాగే రిటైర్మెంట్లు, ఇతర సంస్థల్లో మెరుగైన ఉద్యోగావకాశాలని కూడా చెప్పుకోవచ్చు. అయితే కొన్నిచోట్ల పాలనాపరమైన అంశాలూ ఈ మార్పులకు దారితీశాయి. నిజానికి ఆర్బీఐ గత ఏడాది డిసెంబర్‌లో విడుదల చేసిన ఆర్థిక సుస్థిరత నివేదిక-2025లో భారతీయ బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి లేదా మొత్తం రుణాల్లో మొండి బకాయిల వాటా నిరుడు సెప్టెంబర్ ఆఖరునాటికి 2.1 శాతంగా ఉన్నట్టు తేలింది. మార్చి చివర్లో ఇది 2.2 శాతంగా ఉన్నది. ఇంకా చెప్పాలంటే.. ఎన్‌పీఏలు ప్రైవేట్ బ్యాంకుల్లో 1.7 శాతంగా, సర్కార్ బ్యాంకుల్లో 2.5 శాతంగా ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రైవేట్ బ్యాంకుల ప్రతిష్ఠను ఎన్‌పీఏల కంటే ఇతర అంశాలు ఎక్కువగా మసకబారుస్తున్నాయి. అటాను చక్రవర్తి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు గుడ్‌బై చెప్పిన దగ్గర్నుంచి మార్కెట్‌లో ఆ బ్యాంక్ షేర్ల విలువ దాదాపు రూ.87,000 కోట్లు కరిగిపోయాయి.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో..

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో ఈమధ్య ఓ మోసం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇది బ్యాంకింగ్ వ్యవస్థలోని కార్యకలాపాల్లో నెలకొన్న లోపాలను ఎత్తిచూపింది. ఈ రూ.590 కోట్ల మోసం కేసులో హర్యానా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటిదాకా 11 మందిని అరెస్టు చేశారు. ఇందులో ఆరుగురు బ్యాంక్ ఉద్యోగులు, ఓ ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాతాల నుంచి నిందితులకు సంబంధించిన ఖాతాలకు నకిలీ సంస్థలను సృష్టించి నిధులు మళ్లించారు. ఇటీవల కొటక్ మహీంద్రా బ్యాంక్‌లోనూ ఇదే తరహా కేసు నమోదైంది. బ్యాంక్ శాఖలో పంచ్‌కుల మున్సిపల్ కార్పొరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి రూ.160 కోట్లు తేడా రావడంతో పోలీస్ కేసు నమోదైంది. ఈ కేసులో ఓ వ్యక్తిని హర్యానా అవినీతి నిరోధక శాఖ తాజాగా అరెస్టు కూడా చేసింది. అలాగే ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో పాలన, ఖాతాల్లో అవకతవకలు దుమారమే లేపాయి. ఉన్నతస్థాయిల్లో రాజీనామాలు, తొలగింపులకు కారణమయ్యాయి.

### విశ్వసనీయత ఏది?

ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా అక్కడి బ్యాంకింగ్ రంగమే బలం. అలాంటి బ్యాంకుల్లో మోసాలు, పాలనాపరమైన లోపాలు, ఆర్థిక అవకతవకలు.. ఇప్పుడు డిపాజిటర్లు, మదుపర్లను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆ మధ్య ఐసీఐసీఐ బ్యాంక్‌లో చందా కొచ్చర్ వ్యవహారం.. ఆ బ్యాంక్‌ను ఏ స్థాయిలో ప్రభావితం చేసిందో విదితమే. కార్పొరేట్లతో కుమ్మక్కై అడ్డగోలుగా అప్పులిచ్చి బ్యాంకులు రిస్కులో పడ్డదీ తెలిసిందే. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో విశ్వసనీయతను పెంచాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులైనా, ప్రైవేట్ రంగ బ్యాంకులైనా.. అమాయక డిపాజిటర్లకు, ఇన్వెస్టర్లకు నమ్మకంగా ఉంటేనే వాటికి మనుగడని గుర్తుచేస్తున్నారు. లేకపోతే యావత్తు దేశమే సంక్షోభంలోకి జారుకుంటుందని హెచ్చరిస్తున్నారు.

### యెస్ బ్యాంక్ సంక్షోభం

యెస్ బ్యాంక్ సంక్షోభం.. యావత్తు దేశీయ బ్యాంకింగ్ రంగంపై ఏ మేరకు ఒత్తిడి కలిగించిందో చెప్పనక్కర్లేదు. బ్యాంక్‌లోని పాలనాపరమైన సమస్యలు.. మదుపరుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఫలితంగా ఆ బ్యాంక్ మార్కెట్ విలువ కుదేలైంది. చివరకు నిఫ్టీ ప్రధాన సూచీలకూ దూరమైంది. 2018 సెప్టెంబర్‌లో ఆర్బీఐ ఆ బ్యాంక్ సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌ను బోర్డు నుంచి వైదొలుగాలని ఆదేశించింది. ఆ తర్వాత రవ్నీత్ గిల్ చేతికి బ్యాంక్ పగ్గాలు వచ్చినా ఫలితం లేకుండాపోయింది. దీంతో 2020 మార్చిలో బ్యాంక్ కార్యకలాపాలపై ఆర్బీఐ ఆంక్షలు విధించాల్సి వచ్చింది. ఎస్బీఐతోపాటు ఐసీఐసీఐ, యాక్సిస్, కొటక్ మహీంద్రా తదితర బ్యాంకుల సాయంతోగానీ సమస్య గట్టెక్కలేదు. బ్యాంక్‌లో పాలనాపరమైన వ్యవహారాలు ఎంత సున్నితంగా ఉంటాయో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

### వాడిని నమ్మి నిండా మోసపోయా..

## ఆ ఒక్కడి వల్లే దారుణంగా ఓడిపోయాం

**ఐపీఎల్ 2026 సీజన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘనవిజయం సాధించింది. విరాట్ కోహ్లీ అద్భుత ఇన్నింగ్స్‌తో చెలరేగగా, తమ ఓటమికి గల కారణాలను ఎస్ఆర్‌హెచ్ సారథి ఇషాన్ కిషన్ విశ్లేషించారు.**



ఐపీఎల్ 2026 సీజన్ శనివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమైంది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ)పై విజయం సాధించి పాయింట్ల పట్టికలో బోణీ కొట్టింది. హైదరాబాద్ నిర్దేశించిన 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆర్‌సీబీ కేవలం 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కింగ్ కోహ్లీ 38 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 69 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ వైఫల్యం..

తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టులో కెప్టెన్ ఇషాన్ కిషన్ 80 పరుగులతో రాణించినప్పటికీ, బౌలర్ల వైఫల్యం జట్టు కొంపముంచింది. ముఖ్యంగా పవర్ ప్లేలో వికెట్లు తీయలేకపోవడం, విరాట్ కోహ్లీ క్రీజులో సెట్ అయ్యే వరకు అవకాశం ఇవ్వడం ఓటమిని శాసించాయి. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి అంచనాలను అందుకోలేకపోయాడు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ అతను తడబడటం జట్టుపై ప్రభావం చూపింది.

ఓటమిపై ఇషాన్ కిషన్ విశ్లేషణ..

మ్యాచ్ అనంతరం ఓటమిపై స్పందించిన ఇషాన్ కిషన్, తమ బౌలింగ్ ప్రదర్శన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. “పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది, చిన్నస్వామి స్టేడియంలో మరికొన్ని పరుగులు చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేది” అని పేర్కొన్నాడు. పవర్ ప్లేలో వికెట్లు కోల్పోవడం, కోహ్లీ వికెట్‌ను త్వరగా తీయలేకపోవడం తమ ఓటమికి ప్రధాన కారణాలని కిషన్ అంగీకరించాడు.

నితీష్ కుమార్ రెడ్డిపై నమ్మకం..

నితీష్ కుమార్ రెడ్డి ప్రదర్శన నిరాశపరిచినప్పటికీ, తదుపరి మ్యాచ్‌లలో అతను ఖచ్చితంగా పుంజుకుంటాడని ఇషాన్ ధీమా వ్యక్తం చేశాడు. అతను ఒక సీనియర్ ప్లేయర్ అని, జట్టుకు అతని నుంచి మెరుగైన ప్రదర్శన అవసరమని తెలిపాడు. ఇది కేవలం తొలి మ్యాచ్ మాత్రమేనని, లోపాలను సరిదిద్దుకుని తదుపరి మ్యాచుల్లో గట్టి పోటీ ఇస్తామని ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్ స్పష్టం చేశాడు.

### ముంబయిని భయపెడుతున్న ‘ఆ ఒక్కటి‘

### 13ఏళ్లుగా అదే సీన్- ఈసారైనా ఫుల్‌స్టాప్ పడుతుందా

ఐపీఎల్ 2026 - ముంబయి ఇండియన్స్ × కోల్ కతా నైట్ రైడర్స్



ఐపీఎల్ లో అత్యంత పాపులర్ జట్లలో ఒకటైన ముంబయి ఇండియన్స్ ఈ ఎడిషన్ లో తొలి మ్యాచ్ ఆడేందుకు రెడీ అయ్యింది. ఆదివారం (మార్చి 29) వాంఖడే వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ తో తలపడేందుకు సిద్ధమైంది. ఇరుజట్ల బలాబలాలపై ఓలుక్కేస్తే, కోల్‌కతా కంటే ముంబయే అన్ని విభాగాల్లో పటిష్ఠంగా కనిపిస్తుంది. దీంతో మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్ జట్టే ఫేవరెట్ గా దిగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హోం గ్రౌండ్ లో మ్యాచ్ , సొంత ప్రేక్షకుల ముందు ఆడడం ఒక రకంగా జట్టుకు సానుకూలాంశమే. దీంతో టోర్నీలో శుభారంభం చేసేందుకు ఇంతకంటే అవకాశాలు కలిసిరావు. కానీ ముంబయి అభిమానులను మాత్రం ఓ అంశం కలవరపెడుతుంది. ప్రత్యర్థి కంటే స్టార్ల ప్లేయర్లతో జట్టు బలంగా ఉన్నప్పటికీ ‘ఆ ఒక్కటీ‘ టెన్షన్ పెడుతోంది. మరి అదేంటంటే ప్రతీ ఐపీఎల్ సీజన్‌లో ముంబయి టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలోకి దిగుతోంది. అయితే లీగ్‌లో ప్రదర్శన ఎలా ఉన్నా, తొలి మ్యాచ్ లో మాత్రం ముంబయికి మంచి రికార్డు లేదు. ఆ జట్టు 2013 నుంచి 2025 దాకా ప్రతీ సీజన్ లో ఆడిన తొలి మ్యాచ్ లో విజయం సాధించలేదు. ఈ 13 సీజన్లను ముంబయి వరుసగా ఓటమితోనే ఆరంభించింది. 2012లో ఆ జట్టు చివరిసారి తొలి మ్యాచ్ లో నెగ్గింది. అప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ తో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక ఆ తర్వాత ఏ సీజన్ లోనూ ముంబయి టోర్నీలో శుభారంభం చేయలేదు.

ప్రతీసారీ ఇంతే!

అయితే ప్రతీ సీజన్ లో ముంబయి బలమైన జట్టుతోనే బరిలోకి దిగింది. దీంతో ‘గతంలో ఎలా ఉన్నా ఈసారి పక్కా తొలి మ్యాచ్ లో గెలిచి తీరుతుంది లే!‘ అని అభిమానులు బోలెడు ఆశలు పెట్టుకుంటున్నారు. కానీ, 2013 నుంచి కొత్త సీజన్ ఆడడం, తొలి మ్యాచ్ లో ఓడిపోవడం, మళ్లీ రిపీట్. ఏళ్లు గడుస్తున్నా, కెప్టెన్లు మారినా ఇదే జరుగుతోంది. దీంతో ఫ్యాన్స్ నిరాశ చెందుకుతున్నారు. అలా ఇప్పటికే 13 సీజన్లు గడిచిపోయాయి. అందుకే ఈ చెత్త రికార్డుకు ఈసారైనా ఫుల్ స్టాప్ పెట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరి రాత్రి మ్యాచ్ లో ఏం జరుగుతుందో చూడాలి! ముంబయి గత పేలవ రికార్డుపై కోల్ కతా నైట్ రైడర్స్ అసిస్టెంట్ కోచ్ షేన్ వాట్సన్ మాట్లాడాడు. ‘తొలి మ్యాచ్‌లో ముంబయికి ఉన్న పేలవమైన రికార్డు కొనసాగుతుందని ఆశిద్దాం. అయితే వాంఖడే స్టేడియం ముంబయికి కంచుకోట లాంటింది. వాళ్లను ఇక్కడ ఓడించడం చాలా కష్టం‘ అని మ్యాచ్ కు ముందు వాట్సన్ అన్నాడు.

వాంఖడే ముంబయి రికార్డు

గడిచిన 18 సీజన్లలో ముంబయి ఇండియన్స్ టీమ్ వాంఖడే స్టేడియంలో 92 మ్యాచ్ లు ఆడింది. ఇందులో 57 మ్యాచ్‌ల్లో నెగ్గింది. విన్నింగ్ పర్సెంటేజీ 62గా ఉంది. కానీ, ఓపెనింగ్ మ్యాచ్ మాత్రం సొంత మైదానంలోనూ ముంబయి రికార్డు అత్యంత దారుణంగా ఉంది. ఇక్కడ ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ముంబయి ఓటమి చెందింది.

వీ× ప్లేయింగ్ 11 (అంచనా)

రోహిత్ శర్మ, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య (కెప్టెన్), నమన్ ధీర్, షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్

ఖఖ= ప్లేయింగ్ 11 (అంచనా)

ఫిన్ అలెన్, అజింక్యా రహానే (కెప్టెన్), అంగారిష్ రఘువంశీ, కామెరాన్ గ్రీన్, రింకు సింగ్, రమణ్ దీప్ సింగ్, సునీల్ నరైన్, రచిన్ రవీంద్ర, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, కార్తీక్ త్యాగి

### ‘19ఏళ్లు అవుతున్నా మళ్లీమళ్లీ ఆ ఒక్కడే నిలబడుతున్నాడు‘- విరాట్‌పై మాజీ క్రికెటర్ ప్రశంసలు

ఆర్సీబీ వర్సెస్ సన్‌దరైజర్స్ మ్యాచ్- విరాట్ ఇన్నింగ్స్ పై ప్రశంసలు- ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు

చిన్నస్వామి వేదికగా సన్ రైజర్స్ తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 69 పరుగులతో నాటౌట్ గా నిలిచి ఛేదనలో తన సత్తా ఏంటో మరోసారి నిరూపించాడు. దీంతో విరాట్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. 37ఏళ్ల వయసులోనూ అతడి ఫిట్‌నెస్, నిలకడైన ఆటతీరుపై ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యలు చేశాడు. ఛేజింగ్‌ను విరాట్ లా ఎవరూ అర్థం చేసుకోలేరని ప్రశంసలు కురిపించాడు. ఈ మేరకు సన్ రైజర్స్ తో మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడాడు. ఛేదనలో పరిస్థితికి అనుగుణంగా తన ఆట తీరును కోహ్లీ ఎలా మార్చుకున్నాడో ఇర్ఫాన్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. తాను క్రీజులో ఉన్నప్పుడు, మరోవైపు దూకుడుగా ఆడుతున్న పడిక్కల్ కు మద్దతుగా నిలిచి స్ట్రైక్ రొటేట్ చేశాడని అన్నాడు. పడిక్కల్ వచ్చీ రాగానే సిక్స్ బాది తన ఉద్దేశాన్ని చాటిచెప్పాడు. అయితే ఆ సమయంలో పడిక్కల్ కు ఎక్కువగా స్ట్రైక్ ఇస్తే బాగుంటుందని అనుకున్నానని అన్నాడు. విరాట్ కూడా అదే చేశాడని గుర్తు చేశాడు. అలాగే మ్యాచ్ లో ఇటువంటి పరిస్థితులను కోహ్లీ కంటే ఎవరు బాగా అర్థం చేసుకోలేరని అన్నాడు.

ఛేజింగ్ మాస్టర్

‘ఛేజింగ్ విషయానికి వస్తే, ప్రపంచంలో విరాట్ కోహ్లీ కంటే గొప్ప ఛేజ్ మాస్టర్ మరొకరు లేరు. ఈ విషయాన్ని మనం దశాబ్ద కాలంగా వింటూనే ఉన్నాం. ఈ రోజుకీ అదే వింటున్నాం.

## మరోసారి ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటికి.. పై బాంబ్ పేల్చిన మాజీ ప్లేయర్

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మాజీ ఇంగ్లాండ్ కెప్టెన్ మైఖేల్ వాన్ షాకింగ్ న్యూస్ చెప్పారు. ఆరెంజ్ ఆర్మీ ఈసారి ప్లేఆఫ్స్‌కు చేరడం అసాధ్యమని ఆయన జోస్యం చెప్పారు. హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ బలంగా ఉన్నప్పటికీ, వారి బలహీనమైన బౌలింగ్ విభాగం టోర్నీలో ముందుకు సాగనివ్వదని వాన్ ఘాటుగా విమర్శించారు. ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం మైఖేల్ వాన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ నాణ్యతను తక్కువ చేసి మాట్లాడారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ ఓటమిని విశ్లేషిస్తూ, ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారని మండిపడ్డారు. హైదరాబాద్ జట్టు 200 పరుగులకు పైగా స్కోరు చేసినప్పటికీ, ప్రత్యర్థి జట్టు దానిని చాలా సులభంగా ఛేదించిందని ఆయన గుర్తు చేశారు. కనీసం 230 పరుగులు చేసినా, బెంగళూరు బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని 18 ఓవర్లలోనే ముగించేవారని వాన్ ఎద్దేవా చేశారు.

ఇషాన్ కిషన్ నాయకత్వంలో తడబాటు..

ప్రస్తుత సీజన్‌లో పాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో ఇషాన్ కిషన్ హైదరాబాద్ జట్టును నడిపిస్తున్నారు. అయితే, నాయకుడిగా ఇషాన్ కిషన్ తన తొలి అడుగులోనే ఓటమిని చవిచూశాడు. హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉన్నప్పటికీ, బౌలింగ్ వైఫల్యం జట్టును వెంటాడుతోంది. ముఖ్యంగా జట్టులో నాణ్యమైన స్పిన్నర్ లేకపోవడం హైదరాబాద్‌కు పెద్ద మైనస్ అని వాన్ అభిప్రాయపడ్డాడు. పాట్ కమిన్స్ తిరిగి జట్టులోకి వచ్చినప్పటికీ బౌలింగ్ విభాగంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని ఆయన అంచనా వేశాడు.

బ్యాటింగ్ మీదనే అతిగా ఆధారపడటం..

హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్ అద్భుతంగా ఉందని, వారు కొన్ని మ్యాచ్‌లలో 250 పరుగులు కూడా చేయగలరని వాన్ అంగీకరించాడు. కానీ, ప్రతి మ్యాచ్‌లోనూ బౌలర్లు విఫలమైతే బ్యాటర్లు ఎంత స్కోరు చేసినా ప్రయోజనం ఉండదని హెచ్చరించాడు. సాధారణ స్కోరు ఉన్నప్పుడు బౌలర్లు జట్టును ఆదుకోవాలని, కానీ హైదరాబాద్ బౌలింగ్ విభాగంలో ఆ సత్తా కనిపించడం లేదని స్పష్టం చేశాడు. పిచ్‌పై సగటు స్కోరు 180 ఉంటే, హైదరాబాద్ గెలవాలంటే కనీసం 205 పరుగులు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన విశ్లేషించాడు.




ప్లేఆఫ్స్ ఆశలపై నీళ్లు..

గత సీజన్‌లో ఆరో స్థానంతో సరిపెట్టుకున్న హైదరాబాద్, ఈసారి కూడా ప్లేఆఫ్స్ చేరే అవకాశం లేదని వాన్ కుండబద్దలు కొట్టాడు. చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సన్‌రైజర్స్ ఈసారి కనీసం టాప్-4 లో కూడా ఉండదని తేల్చి చెప్పాడు. కేవలం బ్యాటింగ్ నమ్ముకుని టోర్నీ గెలవడం సాధ్యం కాదని, బౌలింగ్‌లో పదును లేకపోతే ఆ జట్టు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశాడు. మరి వాన్ అంచనాలను తలకిందులు చేస్తూ హైదరాబాద్ పుంజుకుంటుందో లేదో వేచి చూడాలి.

## 14 ఏళ్ల చెత్త రికార్డుకు స్వస్తి చెప్పేనా.. ముంబై ప్లేయింగ్ 11 చూస్తే కేకేఆర్ వాకౌటే




**ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తన తొలి పోరుకు సిద్ధమైంది. మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనున్న ఈ జట్టు, 14 ఏళ్లుగా వెంటాడుతున్న తొలి మ్యాచ్ ఓటమి శాపాన్ని ఈసారి ఎలాగైనా చెరిపివేయాలని భావిస్తోంది. గాయాలతో బలహీనపడిన కోల్‌కతాపై విరుచుకుపడి ఘనమైన ఆరంభాన్ని అందుకోవాలని ముంబై పట్టుదలతో ఉంది.**

ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ చరిత్రలో ఐదుసార్లు విజేతగా నిలిచినప్పటికీ, గత కొన్నేళ్లుగా టైటిల్‌కు దూరంగా ఉంటోంది. 2013 నుంచి 2020 మధ్య కాలంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన ఈ జట్టు, గత ఐదేళ్లుగా కప్పును ముద్దాడలేకపోయింది. ఈసారి ఆరో టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అయితే, ముంబైకి ఒక వింతైన రికార్డు ఉంది. గత 14 ఏళ్లుగా ఆ జట్టు తన ఆరంభ మ్యాచ్‌లో విజయం సాధించలేకపోయింది. చివరిసారిగా 2012లో తొలి మ్యాచ్ గెలిచిన ముంబై, ఈసారి కేకేఆర్‌పై గెలిచి ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేయాలనుకుంటోంది.

పటిష్టంగా ముంబై.. బలహీనంగా కేకేఆర్..

గత ఏడాది హార్దిక్ పాండ్యా సారథ్యంలో మూడో స్థానంలో నిలిచిన ముంబై, ఈసారి అన్ని విభాగాల్లోనూ చాలా బలంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావాలని అభిమానులు కోరుకుంటుండగా, ప్రపంచ అత్యుత్తమ టీ20 బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ జోడీ ప్రత్యర్థి బ్యాటర్లకు సింహస్వప్నంలా మారనుంది. శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్ వంటి అనుభవజ్ఞులైన భారత బౌలర్లు జట్టుకు అదనపు బలాన్ని ఇస్తున్నారు. మరోవైపు, కోల్‌కతా నైట్ రైడర్స్ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. వేలం సమయంలో పటిష్టంగా కనిపించినప్పటికీ, కీలక బౌలర్లు హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్ గాయాల కారణంగా టోర్నీకి దూరమవ్వడం ఆ జట్టును దెబ్బతీసింది. అలాగే బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ కూడా జట్టులో లేకపోవడం వల్ల బౌలింగ్ విభాగం బలహీనంగా మారింది. వరుణ్ చక్రవర్తి, మతీషా పతిరానాపైనే ఇప్పుడు కేకేఆర్ ఆశలు పెట్టుకుంది. వాంఖడే మైదానంలో ఆదివారం జరగనున్న ఈ పోరులో ముంబై తన 14 ఏళ్ల శాపాన్ని చెరిపివేస్తుందో లేదో వేచి చూడాలి. ముంబై వాతావరణం, వర్ష సూచన.. భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) తాజా అంచనాల ప్రకారం, ఆదివారం ప్రధానంగా నిర్మలమైన, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు గరిష్టంగా 30ీజకి చేరవచ్చని అంచనా వేయగా, 68 శాతం తేమ కారణంగా మధ్యాహ్నం సమయంలో ఇది 35ీజ వరకు కూడా చేరవచ్చు. సాయంత్రం సెషన్‌లో వర్షం పడే సంభావ్యత తక్కువగా ఉంది. అర్ధరాత్రి వేళ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే 15 శాతం అవకాశం ఉందని కొన్ని నమూనాలు సూచిస్తున్నప్పటికీ, 40 ఓవర్ల పోటీకి ఎటువంటి గణనీయమైన అంతరాయం కలగదని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. టాస్ సమయానికి ఉష్ణోగ్రతలు సుమారు 27ీజ వద్ద ఉండటంతో, అభిమానులు వెచ్చని, ప్రశాంతమైన సాయంత్రాన్ని ఆశించవచ్చు. వాంఖేడే పిచ్, పరిస్థితులు.. వాంఖడే స్టేడియం చారిత్రాత్మకంగా అరేబియా సముద్రానికి సమీపంలో ఉండటం వల్ల ప్రభావితమైంది. సాయంత్రపు సముద్రపు గాలి స్టేడియం నిండా ఉన్న ప్రేక్షకులకు కొద్దిగా ఉపశమనం కలిగించడంతో పాటు, స్వింగ్ బౌలర్లకు ఆరంభంలో సహాయం చేస్తుందని అంచనా. రెండో ఇన్నింగ్స్‌లో అధిక తేమ కారణంగా మంచు ఏర్పడే అవకాశం ఉందని గ్రౌండ్‌స్టాఫ్ గమనించారు. ముంబైలో ఈ మంచు ప్రభావం తరచుగా కీలక పాత్ర పోషిస్తుంది, దీనివల్ల రన్ ఛేజ్ సమయంలో తమ బౌలర్లకు పొడి బంతి అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి కెప్టెన్లు సాధారణంగా మొదట ఫీల్డింగ్ ఎంచుకుంటారు. కేకేఆర్‌పై తమ సొంతగడ్డపై ఉన్న పటిష్టమైన రికార్డును సద్వినియోగం చేసుకోవాలని ఎంఐ చూస్తోంది. గత 35 ముఖాముఖి మ్యాచ్‌లలో 24 గెలిచిన ఆతిథ్య జట్టుకే హెడ్-టు-హెడ్ చరిత్ర బలంగా అనుకూలంగా ఉంది. ఇరు జట్ల ప్రాబబుల్ ప్లేయింగ్ 11 : ముంబై ఇండియన్స్: హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, మిచెల్ శాంట్నర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్. కోల్‌కతా నైట్ రైడర్స్: అజింక్యా రహానే (కెప్టెన్), రింకూ సింగ్, సునీల్ నరైన్, కామెరాన్ గ్రీన్, రచిన్ రవీంద్ర, మనీష్ పాండే, టీమ్ సీఫెర్ట్, వరుణ్ చక్రవర్తి, మతీషా పతిరానా, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా.

## ఐపీఎల్ అంటే ఆషామాషీ అయిపోయిందా గవాస్కర్ దెబ్బకు విదేశీ ప్లేయర్లు షేక్ అవ్వాల్సిందే

**ఐపీఎల్ నుంచి విదేశీ ఆటగాళ్లు మధ్యలో తప్పుకోవడంపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నిషేధం సరిపోదని, కఠిన నిబంధనలు తేవాలని బీసీసీఐకి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఫ్రాంచైజీలు వేలంలో పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.**



ఐపీఎల్ 2026 సీజన్ అట్టహాసంగా మొదలైంది కానీ, కొందరు విదేశీ ఆటగాళ్ల తీరు ఇప్పుడు బీసీసీఐకి పెద్ద తలనొప్పిగా మారింది. వేలంలో భారీ ధరలకు అమ్ముడుపోయి, తీరా టోర్నీ మొదలయ్యే సమయానికి వ్యక్తిగత కారణాలు చెబుతూ తప్పుకుంటున్న ఆటగాళ్లపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రెండేళ్ల నిషేధం విధిస్తే వీరికి బుద్ధి రాదని, ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన బోర్డుకు విజ్ఞప్తి చేశారు. ఐపీఎల్ వేలంలో కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన తర్వాత, టోర్నీ ప్రారంభానికి కొద్ది రోజుల ముందు కొందరు ఆటగాళ్లు తప్పుకోవడం జట్ల ప్రణాళికలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా ఇంగ్లాండ్ ఆటగాళ్లు హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ వంటి వారు ఈ సీజన్ నుంచి తప్పుకున్నారు. దీనిపై సునీల్ గవాస్కర్ స్పందిస్తూ, ఆటగాళ్లకు వారి అంతర్జాతీయ కెరీర్ పట్ల శ్రద్ధ ఉండటం మంచిదే కానీ, ఒక లీగ్ కు కమిట్ అయిన తర్వాత ఇలా మధ్యలో వదిలేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. దీనివల్ల ఫ్రాంచైజీలు వేలంలో పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి వేలంలో అమ్ముడుపోయి కారణం లేకుండా తప్పుకునే ఆటగాళ్లపై బీసీసీఐ ఇప్పటికే రెండేళ్ల నిషేధం విధిస్తోంది. కానీ గవాస్కర్ అభిప్రాయం ప్రకారం ఈ శిక్ష సరిపోదు. “రెండేళ్ల నిషేధం విధిస్తున్నా ఆటగాళ్లలో మార్పు రావడం లేదు. ఆ రెండేళ్ల తర్వాత మళ్ళీ వేలంలోకి వచ్చి భారీ ధర పలుకుతామని వారికి తెలుసు. కాబట్టి ఆటగాడిపై, అతని తిరిగి వచ్చే అవకాశాలపై బలమైన ప్రభావం చూపేలా మరిన్ని కఠిన నిబంధనలు తీసుకురావాలి” అని సన్నీ పేర్కొన్నారు. ఆటగాళ్ల నిబద్ధత లేని ప్రవర్తనను అరికట్టడానికి బీసీసీఐ గట్టిగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఇంగ్లాండ్ బ్యాటర్ బెన్ డకెట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, యాషెస్ సిరీస్, టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో తన వర్క్ లోడ్ ను నిర్వహించుకోవడానికి, కుటుంబంతో గడపడానికి అతను ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. దీనిపై గవాస్కర్ స్పందిస్తూ, ఒకవేళ ద హండ్రెడ్ వంటి లీగ్ లలో భారీ ధర రాకపోయి ఉంటే, అతను ఇలాగే చేసేవాడా?ఇప్పుడు ఇంగ్లాండ్ టెస్ట్ కెరీర్ పై దృష్టి పెడతానని చెప్పడం వినడానికి బాగుంటుంది కానీ, ఫ్రాంచైజీల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఆటగాళ్లు తమ ప్రాధాన్యతలను వేలానికి ముందే స్పష్టం చేయాలని ఆయన హితవు పలికారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com